

# జై భీమ్

తెలుగు దినపత్రిక

POWER OF PEOPLE

సమస్యలపై సమరంగా

Jai Bheem TV
STRUGGLE FOR JUSTICE

సామాన్యుడి ఆయుధంగా




సంపుటి - 07 | సంచిక 12 | ఎడిటర్ : బరిగెల శివ | శనివారం 13, డిసెంబర్ 2025 | పేజీలు 8 | వెల రూ. 5

పబ్లిషర్స్ తెలంగాణ : హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ : విజయవాడ, ఢిల్లీ, కర్ణాటక, బెంగళూరు, తమిళనాడు, చెన్నై, మహారాష్ట్ర, ముంబై, గోవా, కేరళ, ఉత్తరప్రదేశ్, పజాజ్, పశ్చిమబెంగాల్, అమెరికా, లండన్, ఆస్ట్రేలియా, దుబాయ్, మస్కట్


- చాలాచోట్ల మధ్యాహ్న భోజనంలో తీవ్ర ఇబ్బందులు
- ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థుల అవస్థలు
- మధ్యాహ్న భోజనం తింటూ అస్వస్థతకు
- గురవుతున్న విద్యార్థులు
- మొన్న గురుకులాలు నేడు తండాలు,
- మైనారిటీ పాఠశాలలు
- విద్యా మెరుగు విద్యార్థుల ఆరోగ్యలకు భద్రత కరువు
- ఒకే రోజు రెండు చోట్ల ఫుడ్ పాయిజన్
- జరగడం విచారకరం
- ప్రభుత్వాధికారుల నిర్లక్ష్యమా పాఠశాలల అధికారుల అసమర్ధతనా!
- పేద చిన్నారి విద్యార్థులపై ఇంతటి నిర్లక్ష్యం దేనికి
- విద్యార్థుల ప్రాణాలను కాపాడితేనే
- కదా విద్యను అభ్యసించేది
- విద్యార్థుల ప్రాణాలకు భరోసా లేకుండా పోతుంది
- డాక్టర్ బరిగెల శివ



డాక్టర్ బరిగెల శివ
జై భీమ్ సంస్థల ఫౌండర్, చైర్మన్

# తండాల్లో విద్యార్థుల పరిస్థితి విషమం !





హైదరాబాద్ జై భీమ్ డెస్క్:-

తెలంగాణ రాష్ట్రంలో విద్యా కమిషన్ ఏర్పడ్డాక కూడా పాఠశాలలో విద్యార్థుల మౌలిక వసతులు మెరుగుపడకపోవడం బాధించే విషయమని డాక్టర్ బరిగెల శివ అన్నారు.రాష్ట్రవ్యాప్తంగా తండాలలో నడుస్తున్న ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు పూర్తిగా తగ్గిపోతున్నాయని వాపోయారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యా కమిషన్ ఏర్పాటు చేశాక రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల పరిస్థితులు మెరుగుపడతాయని ఆశించిన సందర్భంలో మౌలిక వస్తువుల లోపం ఏర్పడి విద్యార్థుల చదువుతోపాటు విద్యార్థులకు అందించబడుతున్న మధ్యాహ్న భోజనంలో నాణ్యతలు లోపిస్తుండడం వల్ల తరచూ విద్యార్థిని విద్యార్థులు అస్వస్థతకు గురవుతున్నారని దానిని తీవ్రంగా పరిగణించాల్సిన అవసరం ఉందన్నారు.విద్యాశాఖ అధికారుల పూర్తి నిర్లక్ష్యం వల్ల విద్యార్థులు అనారోగ్యాల పాలవుతున్నారని పేద విద్యార్థుల చదువుకు ఆటంకాలు కల్పిస్తుండడం విద్యాశాఖ అధికారులు బాధ్యతను దాటేస్తున్నారని గుర్తు చేశారు.మొన్నటికి మొన్న గురుకులాలలో చాలా చోట్ల భోజన లోపం వల్ల విద్యార్థిని విద్యార్థులకు ఫుడ్ పాయిజన్ ఏర్పడి రాష్ట్రమంతా అల్లకల్లోలమైన సంగతిని ఇంకా ఎవరం మర్చిపోకముందే శు క్రవారం బాబు లింగంపల్లి మైనారిటీ గురుకుల పాఠశాలలో మధ్యాహ్న భోజనం నాణ్యత వల్ల 16 మంది విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారని దానితోపాటు మాదాపూర్ చందనాయక్ తండాలోని గవర్నమెంట్ పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థులు మధ్యాహ్న భోజనం నాణ్యత లోపం వల్ల 43 మంది అస్వస్థతకు గురయ్యారని దానివల్ల పండా విద్యార్థుల తల్లిదండ్రులు తల్లడిల్లిపోతున్నారన్నారు. ఇలాంటి సంఘటనలు జరగడం దురదృష్టకరమని తెలంగాణ రాష్ట్రంలో ప్రస్తుతం తండాలన్నీ గ్రామపంచా యతీలుగా కొనసాగుతున్నాయని ప్రతి గ్రామ పంచాయితీ తండాలలో యుపిఎస్ పాఠశాలలతో పాటు మండల స్థాయిలలో ప్రాథమిక పాఠశాలలు, ఉన్నత పాఠశాలలు నడుస్తున్నాయని

- మిగతా 2లో..

## ప్రభుత్వ పథకాల పేరిట బీజేపీ చందాల దందా!



2

## తిరుమలాయపల్లిలో కాంగ్రెస్‌కు వెన్నుపోటు!



### 8మంది నాయకులపై సస్పెన్షన్ సిఫార్సు


### గ్రామ యూత్ కాంగ్రెస్‌కు కొత్త అధ్యక్షుడి నియామకం


రాయపర్తి (జై భీమ్ న్యూస్)

తిరుమలాయపల్లి సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి వశపాక ఎల్లయ్య ఓటమికి కారణమైన పార్టీ వ్యతిరేక కార్యకలాపాలు పెద్ద కలకలం రేపుతున్నాయి. పార్టీ శ్రేణుల్లో క్రమశిక్షణ పునరుద్ధరించేందుకు గ్రామ కాంగ్రెస్ కమిటీ కీలక నిర్ణయాలు తీసుకుంది. గ్రామ కాంగ్రెస్ కమిటీ అత్యవసర సమావేశంలో జనుగు రత్నాకర్ రెడ్డి,బండి కుమారస్వామి,బండి రమేష్ యాదవ్ (యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు)గోగుల రమణాకర్ (సోషల్ మీడియా కోఆర్డినేటర్) వశపాక మహేందర్,గజవెల్లి శేఖర్,ఉప్పల శివ,వశపాక రాజు అనే ఎనిమిది మంది నాయకులు అధికారిక అభ్యర్థికి వ్యతిరేకంగా పని చేసినట్లు ఆరోపణలు ఎదుర్కొన్నారు. "పార్టీకి నష్టం చేస్తే ఎవ్వరికీ రక్షణ లేదు" అనే హెచ్చరికతో ఈ నాయకులపై సస్పెన్షన్ సిఫార్సు చేసే తీర్మానాన్ని గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు పాశం నరోత్తం రెడ్డి ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఆమోదించారు. వినతిపత్రాన్ని పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, నియోజకవర్గ ఇన్చార్జ్ హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి గారికి పంపించారు.

**గ్రామ యూత్ కాంగ్రెస్‌కు కొత్త అధ్యక్షుడు..**

పార్టీ విభేదాల నేపథ్యంలో యూత్ కాంగ్రెస్‌ను బలపర్చే ఉద్దేశంతో గ్రామ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా మండల మధుకర్ ని ఎంపిక చేసినట్టు గ్రామ కాంగ్రెస్ కమిటీ ప్రకటించింది. యూత్ కాంగ్రెస్‌ను సమీకరించి, పార్టీ బలోపేతానికి కృషి చేస్తారని కమిటీ సభ్యులు విశ్వాసం వ్యక్తం చేశారు.





## అన్ని బ్యాంకుల్లో ఒకే ఛార్జీల విధానం

### ఆర్‌బీఐ సంప్రదింపులు

(హైదరాబాద్ జై భీమ్ న్యూస్)




త్వరలో అన్ని బ్యాంకుల్లో ఒకే ఛార్జీల విధానం రానుంది. ఇందుకోసం బ్యాంకుల యాజమాన్యాలతో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా(ఆర్‌బీఐ) చర్చలు జరుపుతోంది.రుణ ప్రాసెసింగ్ ఫీజులు సవివరంగా..: అన్ని బ్యాంకుల్లో సేవల ఛార్జీలను ప్రామాణీకరిస్తారని ఒక బ్యాంకు సీనియర్ ఎగ్జిక్యూటివ్ తెలిపినట్లు ఆంగ్ల

- మిగతా 2లో..

## సుప్రీంకోర్టులో 90,900 కేసులు పెండింగ్

- హైకోర్టుల్లో 63 లక్షలు - జిల్లా కోర్టుల్లో 5 కోట్లు



2

## హైదరాబాద్ జేఎన్టీయూలో కీచక ప్రొఫెసర్..

- గెస్ట్ ఫ్యాకల్టీపై ప్రొఫెసర్ లైంగిక దాడి
- ఉద్యోగం తీసేస్తానని బెదిరించి పలుమార్లు అత్యాచారం
- బాధితురాలి కాపురంలో నిందితుడు చిచ్చుపెట్టాడన్న ఆరోపణలు
- పోలీసులకు ఫిర్యాదు చేయడంతో ప్రొఫెసర్‌ను అరెస్ట్ చేసిన పోలీసులు
- నిందితుడిని కఠినంగా శిక్షించాలని విద్యార్థుల డిమాండ్

2

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE

# ప్రభుత్వ పథకాల పేరిట బీజేపీ చందాల దందా!

(హైదరాబాద్ జై భీమ్ న్యూస్)

2021-22లో అక్రమంగా విరాళాల వసూళ్లు.నరేంద్రమోదీ.ఇన్, నమో, యాప్ ద్వారా సేకరణ.ఆర్‌టీఐ జవాబులతో అక్రమాలు వెలుగులోకి. స్వచ్ఛ భారత్, బేటీ బచావో బేటీ పడావో, కిసాన్ సేవ వంటి ప్రభుత్వ కార్యక్రమాల పేరిట కొన్నేళ్ల క్రితం బీజేపీ ప్రజల నుంచి అక్రమంగా విరాళాలు వసూలు చేసినట్లు బయటపడింది. సమాచార హక్కు చట్టం(ఆర్‌టీఐ) కింద చెన్నైకి చెందిన సీనియర్ జర్నలిస్టు, చానెల్ సత్యం టీవీ న్యూస్ ఎడిటర్ బీఆర్ అరవిందాక్షన్ అడిగిన ప్రశ్నలకు లభించిన జవాబులను బట్టి చూస్తే ప్రభుత్వ సంక్షేమ పథకాల కోసం విరాళాలు వసూలు చేసేందుకు కేంద్ర మంత్రులు లేదా ప్రధాన మంత్రి కార్యాలయం(పీఎంవో) నుంచి బీజేపీకి ఎటువంటి ప్రత్యేక అనుమతులు కాని అధికారం కాని లేవని అర్థమవుతున్నది.

# అన్ని బ్యాంకుల్లో ఒకే ఛార్జీల విధానం..

## ఆర్‌బీఐ సంప్రదింపులు

మొదటి పేజీ తరువాయి

వార్తా సంస్థ పేర్కొంది. రుణ ప్రాసెసింగ్ ఫీజులకు సంబంధించి సవివరమైన బ్రేక్-అప్‌నూ అందించాల్సి ఉంటుంది. రుణ దరఖాస్తు అందజేసినప్పటి నుంచి, రుణం మంజూరు/తిరస్కరణ అయ్యేవరకు ఈ వివరాలు ఇవ్వాలి. 'ఖాతాలో కనీస సగటు నిల్వ లేకపోతే' విధించే ఛార్జీలను చాలా వరకు ప్రభుత్వ రంగ బ్యాంకులు తొలగించాయి. ఇపుడు ఫీజుల విషయంలో హేతుబద్ధీకరణను తీసుకురానున్నారని తెలుస్తోంది. వినియోగదారు ఖాతా ఉన్న బ్యాంకు శాఖతో పాటు, ఇతర శాఖల్లోనూ ఒకేరీతిలో సేవలు అందించేలా చూడాలని బ్యాంకులను ఆర్‌బీఐ కోరినట్లు సమాచారం.వెసులుబాటు కోరతాయా?: ఈ విషయమై గత నెలలో ఆర్‌బీఐ చేసిన సూచనలను బ్యాంకులు అంతర్గతంగా పరిశీలిస్తున్నాయని మరో ఎగ్జిక్యూటివ్ తెలిపారు. ప్రైవేటు, ప్రభుత్వ రంగ బ్యాంకులు తమలో తాము చర్చించుకుని, తమ స్పందన తెలియజేయనున్నాయి. ఖాతా రకాన్ని బట్టి, సేవల ఛార్జీలను రూపొందించేందుకు బ్యాంకులకు వెసులుబాటు ఉండాలని అవి భావిస్తున్నాయి.

# సుప్రీంకోర్టులో 90,900 కేసులు పెండింగ్.హైకోర్టుల్లో 63 లక్షలు

**జిల్లా కోర్టుల్లో 5 కోట్లు**

(హైదరాబాద్ జై భీమ్ న్యూస్)

దేశంలోని న్యాయస్థానాలలో పెండింగ్ కేసులు గుట్టలుగా పేరుకుపోతున్నాయి. సుప్రీంకోర్టులో 90,897 కేసులు పెండింగ్‌లో ఉండగా హైకోర్టుల్లో 63,63,406 కేసులు, జిల్లా, సబార్డినేట్ కోర్టుల్లో 4, 84,57, 343 కేసులు పెండింగ్‌లో ఉన్నట్లు కేంద్ర న్యాయ శాఖ మంత్రి గురువారం రాజ్యసభలో వెల్లడించారు. తెగని లిటిగేషన్లు, కక్షిదారుల అనాసక్తి, నిందితుల పరారీ, వివిధ కోర్టుల నుంచి స్టే మంజూరు, దస్తావేజుల కోసం నిరీక్షణ, సాక్షులు గైర్హాజరు తదితర అనేక కారణాలు పెండింగ్ కేసులు పెరిగిపోవడానికి కారణాలని మంత్రి వివరించారు. పెండింగ్ కేసులపై శీఘ్రంగా విచారణ జరిపేందుకు చేపట్టిన చర్యలపై అడిగిన ప్రశ్నకు మంత్రి జవాబిస్తూ రూ. 7,210 కోట్ల అంచనా వ్యయంతో ఈ-కోర్టు ప్రాజెక్టు మూడవ దశను ప్రభుత్వం గత నాలుగేళ్లుగా అమలుచేస్తోందని చెప్పారు. ఈ ప్రాజెక్టు కోసం 2023-24లో రూ. 768.25 కోట్లు, 2024-25లో రూ.1,029.11 కోట్లు, ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో రూ. 907.97 కోట్లు ఖర్చు చేసినట్లు మంత్రి తెలిపారు.

# తెలంగాణలో పెరిగిన చలి తీవ్రత

**ఉత్తరాది నుంచి వీస్తున్న శీతల గాలుల వల్ల రాష్ట్రంలో చలి తీవ్రత**
**ఉష్ణోగ్రతలు రెండు నుంచి మూడు డిగ్రీలు పడిపోయినట్లు వెల్లడి**
**ఉత్తర, పశ్చిమ, ఈశాన్య జిల్లాల్లో చలి గాలుల ప్రభావం అధికం**

హైదరాబాద్, జై భీమ్ న్యూస్

తెలంగాణ రాష్ట్రంలో చలి తీవ్రత పెరుగుతోంది. ఉత్తరాది నుంచి వీస్తున్న శీతల గాలుల కారణంగా రాష్ట్రంలో చలి తీవ్రత పెరిగినట్లు హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. సాధారణం కంటే రెండు నుంచి మూడు డిగ్రీల మేర కనిష్ఠ ఉష్ణోగ్రతలు పడిపోయాయని పేర్కొంది. ఉత్తర, పశ్చిమ, ఈశాన్య జిల్లాల్లో చలి గాలుల ప్రభావం అధికంగా ఉంటుందని తెలిపింది. శుక్రవారం, శనివారం శీతల, అతి శీతల పవనాలు వీచే అవకాశం ఉన్నందున ఉత్తర, పశ్చిమ, ఈశాన్య జిల్లాలకు ఎల్లో హెచ్చరికలు జారీ చేసినట్లు వాతావరణ శాఖ అధికారి శ్రావణి తెలిపారు. రానున్న రోజుల్లో పొగమంచు పెరిగే అవకాశం ఉందని అన్నారు. శీతల గాలులు, పొగమంచు తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

# తండాల్లో విద్యార్థుల పరిస్థితి విషమం

మొదటి పేజీ తరువాయి

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక విద్యార్థుల మౌలిక వసతుల సదుపాయాల కోసం నిధులను కేటాయిస్తున్నప్పటికీ మధ్యాహ్న బోజనాలలో ఆహార నాణ్యత లోపం ఏర్పడుతున్నాడంతో పాటు పులిసిన వంట పదార్థాలను తయారు చేస్తుండడం వల్ల చిన్న పిల్లలకు ఫుడ్ పాయిజన్స్ అవుతూ తీవ్రమైన అనారోగ్యాల పాలు అవుతున్నారన్నారు.తరచూ ప్రభుత్వ పాఠశాలలో జరుగుతున్న విద్యార్థుల అస్వస్థతలకు సంబంధించిన సంఘటనలను ప్రభుత్వ అధికారులు గానీ విద్యాశాఖ అధికారులు కానీ ఎప్పటికప్పుడు పరీక్షిస్తూ తక్షణ చర్యలు చేపట్టాల్సింది పోయి కాలయాపన చేస్తూ పట్టించుకోక పోతుండడం వల్ల ఇలాంటి సంఘటనలు పదేపదే జరుగుతూ పాఠశాల విద్యా వ్యవస్థలను భయాందోళనలోనికి నెట్టేస్తున్నాయని దానివల్ల తండాల్లో గాని గ్రామాల్లో గాని మండల కేంద్రాల్లో గాని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను చదివించాలంటే పేద తల్లిదండ్రులు బాధపడుతున్నారన్నారు.ఒకవైపు రాష్ట్ర ప్రభుత్వం ప్రతి నియోజకవర్గానికి యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మాణం చేపడుతామని భుహత్తరమైన నిర్ణయాలతో ముందుకు వచ్చిన సందర్భాలు అభినందించదగినవి అయినప్పటికిని రాష్ట్రంలో నూతనంగా ఏర్పాటు చేయబడిన విద్యా కమిషన్ పాఠశాలల సమస్యలను పరిపూర్ణంగా పరిష్కరించాల్సింది పోయి నిధులు లేక సమస్యల పరిష్కారాన్ని పట్టించుకోవడం లేదంటూ ప్రతి దండాలోని ప్రతి గ్రామంలోని విద్యార్థుల తల్లిదండ్రులు బోరున విలపిస్తున్నారన్నారు.ఇలాంటి సంఘటనలు జరుగుతున్న ప్రతి సందర్భంలో ఆయా ప్రాంతాల ప్రజాప్రతినిధులు పాఠశాలను సందర్శిస్తుండడం చిన్నారులను విద్యార్థుల తల్లిదండ్రులను పరామర్శిస్తుండడం మట్టుకే జరుగుతుంది గాని సమస్యలకు సంబంధించిన శాశ్వత పరిష్కారాలు మాత్రం నేటికీ దాట వేస్తున్నారన్నారు.పరిస్థితుల ప్రభావమో ప్రభుత్వ నిర్లక్ష్యమో తెలియదు కానీ కడుపేద విద్యార్థులు తండావాసుల పిల్లలంటే ఇంతటి పట్టింపు లేని పరిస్థితులు ఎందుకు వస్తున్నాయి అంటూ ప్రభుత్వాన్ని నిలదీశారు.ఇప్పటికే మాదాపూర్ చందు నాయక్ తండాలోని గవర్నమెంట్ పాఠశాల విద్యార్థులలో ఆరుగురు విద్యార్థుల ఆరోగ్యం విషమంగా ఉన్నందున అత్యవసర పరిస్థితుల్లో ప్రైవేట్ ఆస్పత్రిలో చేర్పించి వైద్యం అందిస్తున్నట్లుగా విశ్వసనీయ సమాచారం అన్నారు.ప్రభుత్వ అధికారులు విద్యాశాఖ అధికారులు జీతాలు తీసుకోవడంలో మాత్రం ఎక్కడ వెనకడుగు వేయడం లేదు కానీ పాఠశాల విద్యను బలోపేతం చేయడానికి మాత్రం పూర్తి నిర్లక్ష్యాన్ని వహిస్తున్నారు అన్నారు.కొంతమంది ఉపాధ్యాయురాలులు పేద విద్యార్థులు చదువుకుంటున్న విద్యను జాగ్రత్తగా అభివృద్ధి పరుస్తూ విద్యార్థులు ఆరోగ్యాల పట్ల ఎంతో శ్రద్ధలు వహిస్తుంటే పెద్ద స్థాయి అధికారులు పేరుకు మాత్రమే పని చేస్తున్నట్లుగా నేడు సంభవిస్తున్న సంఘటనలు ప్రతిక్షణం గుర్తు చేస్తున్నానన్నారు.గురుకులాలను గాలికి వదిలేస్తున్నట్లుగా ప్రభుత్వ పాఠశాలను పట్టింపు లేని విధంగా నడిపిస్తే విద్యాశాఖకు ఏ విధమైనటువంటి విలువల దక్కుతాయో గమనించాల్సిన అవసరం ఉందన్నారు.మరోవైపు ఉన్నత పాఠశాలలను ఇంటర్ కళాశాలలతో మిళితం చేసే చర్యలు చేపట్టబోతున్న రాష్ట్ర ప్రభుత్వం అప్పర్ ప్రైమరీ స్కూల్ వ్యవస్థను ఏ విధంగా పరిరక్షించాలనుకుంటుందో నేటికీ తెలుపలేకపోతుందన్నారు.రాష్ట్ర విద్యా కమిషన్ పాఠశాలల అభివృద్ధి కోసం ఏ విధమైనటువంటి చర్యలు తీసుకోవాలో డిపిఆర్ నివేదిక ప్రభుత్వానికి చేరవేశాక కూడా ఇలాంటి విచారకరమైన సంఘటనలు జరుగుతుండడం బాధాకరమన్నారు.ప్రతి గ్రామాన్ని అభివృద్ధి పరచడంలో భాగంగా ముందుగా పబ్లిక్ హెల్త్ సెంటర్లను పాఠశాలలను ఉన్నత స్థాయిలో బలోపేతం చేయాలని సూచించారు.మౌలిక వసతుల నిర్మాణం కోసం తండాల్లో గాని గ్రామాల్లో గాని ప్రతి పాఠశాలకు కావలసిన నిధులను స్వతహాగా చెల్లించాలని గుర్తు చేశారు.పాఠశాలల బలోపేతానికి ప్రభుత్వంతో పాటు గ్రామాల్లో స్థిరపడ్డవాళ్ళు విద్యా కమిటీ సభ్యులు పాఠశాలలలో పనిచేస్తున్న ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు స్థానిక ప్రజాప్రతినిధులు స్థానిక రాజకీయ నాయకులు ప్రతి ఒక్కరు బాధ్యతగా భావిస్తూ ఇలాంటి సంఘటనలు జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ప్రత్యేకించి చెప్పారు.ప్రభుత్వ రంగాల్లో అన్ని ప్రభుత్వ వ్యవస్థలకు కావలసిన నిధులు మంజూరు చేస్తున్న ప్రభుత్వం తండాల్లో గ్రామాల్లో చిన్న చిన్న పాఠశాలలను ఆదుకోవడానికి ఎందుకు వెనుకబాటుతనాన్ని ప్రదర్శిస్తుందని మరొకసారి గుర్తు చేశారు.అసలే ఘోరమైన చలికాలంలో చిన్నారి విద్యార్థులు సీజనల్ వ్యాధులతో బాధలు పడే సందర్భాలు లెక్కలేనని కలవంటూ అలాంటి సందర్భంలోనే ఇలాంటి బాధాకరమైన సంఘటనలు జరగడం మరింత విచారకరమన్నారు.మొదటగా విద్యా శాఖలో జరుగుతున్న అవినీతి దోపిడిని నిర్మూలిస్తూ అరికడితే గాని ఇలాంటి పాఠశాలకు పేద చిన్నారి విద్యార్థులకు తగిన స్థాయిలో లాభం చేకూర్చలేమని ప్రభుత్వం ఉన్నత స్థాయి అధికారులు ఉన్న పాటుగా గుర్తించాలన్నారు.

# హైదరాబాద్ జేఎన్టీయూలో కీచక ప్రొఫెసర్..

**గెస్ట్ ఫ్యాకల్టీపై ప్రొఫెసర్ లైంగిక దాడి**
**ఉద్యోగం తీసేస్తానని బెదిరించి పలుమార్లు అత్యాచారం**
**బాధితురాలి కాపురంలో నిందితుడు చిచ్చుపెట్టాడన్న ఆరోపణలు**
**పోలీసులకు ఫిర్యాదు చేయడంతో ప్రొఫెసర్‌ను అరెస్ట్ చేసిన పోలీసులు**
**నిందితుడిని కఠినంగా శిక్షించాలని విద్యార్థుల డిమాండ్**

హైదరాబాద్, జై భీమ్ న్యూస్

హైదరాబాద్‌లోని జవహర్‌లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్సిటీలో (జేఎన్టీయూ) దారుణ ఘటన వెలుగుచూసింది. తన వద్ద గెస్ట్ ఫ్యాకల్టీగా పనిచేస్తున్న మహిళపై ఓ ప్రొఫెసర్ లైంగిక దాడికి పాల్పడినట్లు ఆరోపణలు వచ్చాయి. బాధితురాలి ఫిర్యాదు మేరకు నిందిత ప్రొఫెసర్‌ను కేపీహెచ్‌బీ పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. నిందితుడు బాధితురాలిని ఉద్యోగం నుంచి తొలగిస్తానని బెదిరింపులకు గురిచేశాడు. తామిద్దరం ఒకే సామాజిక వర్గానికి చెందిన వారం అని నమ్మించి, పలుమార్లు ఆమెపై అత్యాచారానికి పాల్పడ్డాడు. పని పేరుతో అర్ధరాత్రి వరకు తనతోనే ఉంచుకోవడంతో బాధితురాలి వైవాహిక జీవితంలో కలతలు రేగాయి. దీంతో భర్తకు దూరంగా ఆమె ఒంటరిగా జీవించడం ప్రారంభించింది. బాధితురాలు ఒంటరిగా ఉండటాన్ని అవకాశంగా తీసుకున్న ప్రొఫెసర్, శారీరకంగా, మానసికంగా మరింత వేధించడం మొదలుపెట్టాడు. తన ఛాంబర్‌లోనే ఆమెపై అత్యాచారయత్నం చేసినట్లు కూడా బాధితురాలు తన ఫిర్యాదులో పేర్కొంది. రోజురోజుకూ వేధింపులు ఎక్కువ కావడంతో తీవ్ర మానసిక వేదనకు గురైన ఆమె ధైర్యం చేసి పోలీసులను ఆశ్రయించింది. ప్రతిష్ఠాత్మక విశ్వవిద్యాలయంలో జరిగిన ఈ ఘటనతో విద్యార్థులు, సిబ్బంది తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నిందితుడిని కఠినంగా శిక్షించి, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని వారు డిమాండ్ చేస్తున్నారు. ఈ ఘటనపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# అల్లూరి జిల్లాలో ఘోర బస్సు ప్రమాదం

**లోయలో పడ్డ బస్సు.. పదిమంది దుర్మరణం**
**చింతూరు ఆస్పత్రికి క్షతగాత్రుల తరలింపు**
**తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన సీఎం చంద్రబాబు**



అల్లూరిజిల్లా,డిసెంబర్12(జై భీమ్ న్యూస్):

అల్లూరి జిల్లాలో విషాదం చోటుచేసుకుంది. అల్లూరి సీతారామరాజు జిల్లాలో శుక్రవారం తెల్లవారుజామున ఘోర ప్రమాదం జరిగింది. చిత్తూరు జిల్లాకు చెందిన ఓ ప్రైవేటు బస్సు అదుపు తప్పి లోయలో పడింది. ఈ ప్రమాదంలో పదిమంది వరకు మృతి చెందినట్లు సమాచారం. చింతూరు నుంచి మారేడుమిల్లి వెళుతున్న బస్సు ఘాట్‌రోడ్డు వద్ద అదుపుతప్పి లోయలోకి దూసుకెళ్లింది. ఘటనాస్థలి వద్ద ప్రయాణికులు హాహాకారాలు మిన్నంటాయి. సమాచారం అందుకున్న పోలీసులు, స్థానికులతో కలిసి సహాయక చర్యలు చేపట్టారు. ప్రమాదం జరిగిన సమయంలో బస్సులో నిండుగా ప్రయాణికులున్నారు. భద్రాచలంలో ఆలయ దర్శనం చేసుకొని అన్నవరానికి వెళుతుండగా ఈ ప్రమాదం జరిగింది. పోలీసులు స్థానికుల సాయంతో మృతదేహాలను బస్సు నుంచి వెలికితీశారు. గాయపడిన వారిని వెంటనే చింతూరు ఏరియా ఆస్పత్రికి తరలించారు. 3 అంబులెన్సులు, 5 పోలీసు వాహనాలతో సహాయక చర్యలను ముమ్మరం చేశారు. ఈ బస్సు ప్రమాదం కారణంగా ఆ ప్రాంతంలో వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. అనేక వాహనాలు ఘాట్ రోడ్డులో నిలిచిపోయినట్టు సమాచారం. ప్రమాదానికి గురైన వారందరు చిత్తూరు జిల్లావాసులని అధికారులు వెల్లడించారు. ప్రయాణికుల్లో దాదాపు అందరు వృద్ధులు అని వివరించారు. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ప్రమాదం జరిగిన సమయంలో 30 మంది బస్సులో ఉన్నట్లు తెలుస్తోంది. సమాచారం అందుకున్న పోలీసులు, స్థానికులు సహాయక చర్యల్లో పాల్గొన్నారు. అల్లూరి సీతారామరాజు జిల్లా చింతూరు మండలం తులసిపాకలు ఘాట్ రోడ్‌లో చోటుచేసుకున్న బస్సు ప్రమాదంపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. భద్రాచలం నుంచి అన్నవరం వెళుతున్న ప్రైవేటు బస్సు లోయలో పడిన ఘటనలో పలువురు మృతి చెందడంపై సీఎం చంద్రబాబు విచారం వ్యక్తం చేశారు. బస్సు ప్రమాదం, క్షతగాత్రులకు అందుతున్న సాయంపై అధికారులతో మాట్లాడారు. బస్సులో మొత్తం 35 మంది ప్రయాణీకులు ఉన్నారని, పలువురు మృతి చెందగా గాయపడిన వారిని చింతూరు ఆసుపత్రికి తరలించామని అధికారులు ముఖ్యమంత్రి తెలియజేశారు.ద్రాచలం సమీపంలో తులసిపాక వద్ద జరిగిన ఘోర బస్సు ప్రమాదం పట్ల సిపిఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు దిగ్భ్రాం÷-రతి వ్యక్తం చేశారు. మరణించినవారికి తీవ్ర సంతాపం ప్రకటించారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. బాధితులకు అండగా సిపిఎం అన్ని రకాలుగా సహాయ సహకారాలు అందించాలని స్థానిక నాయకత్వాన్ని, కార్యకర్తలను కోరారు. ప్రభుత్వం తక్షణం సహాయం అందించి క్షతగాత్రులను, బాధిత కుటుంబాలను ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# బస్సుప్రమాదంపై ప్రధానమంత్రి మోదీ దిగ్భ్రాంతి

**మృథుల కుటుంబాలకు 2 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటన**
**ఘటనపై దిగ్భ్రాంతి వ్యక్తం చేసని పవన్, మంత్రులు**

అల్లూరిజిల్లా,డిసెంబర్12(జై భీమ్ న్యూస్):

అల్లూరి సీతారామరాజు జిల్లా చింతూరు మండలం తులసిపాకలు ఘాట్ రోడ్‌లో జరిగిన ప్రమాదంలో 10 మంది మృతిచెందగా.. 20మందికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ ప్రమాదంలో మృతిచెందిన వారి వివరాలను అధికారులు వెల్లడించారు.అల్లూరి జిల్లా బస్సు ప్రమాదంపై ప్రధానమంత్రి నరేంద్రమోదీ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ బస్సు ప్రమాదంలో ప్రాణనష్టం సంభవించడం చాలా బాధాకరమని తెలిపారు. ఈ క్లిష్ట సమయంలో బాధితులు, వారి కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నానని పేర్కొన్నారు. ఈ ప్రమాదంలో మరణించిన వారి కుటుంబాలకు రూ. 2 లక్షలు, గాయపడిన వారికి రూ. 50,000 ఎక్స్ గ్రేషియా పీఎంఎన్‌ఆర్‌ఎఫ్ నుంచి ఇస్తున్నామని తెలిపారు. ఈ దుర్ఘటనలో 10 మంది దుర్మరణం పాలయ్యారని తెలిసి చింతిస్తున్నానని వివరించారు. ఈ ప్రమాదం జరగడం దురదృష్టకరమని పేర్కొన్నారు. ఈ ఘటనలో గాయపడిన వారికి మెరుగైన చికిత్స అందజేసేలా చర్యలు తీసుకోవాలని ఏపీ ప్రభుత్వాన్ని ప్రధాని మోదీ కోరారు. బస్సు ప్రమాదంపై రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తీవ్ర దిగ్భ్రాం÷-రతి వ్యక్తం చేశారు. ఈ బస్సు లోయలోపడి ప్రయాణికులు దుర్మరణం చెందడం బాధాకరమని పేర్కొన్నారు. బస్సు లోయలో పడిన దుర్ఘటనలో 10 మంది దుర్మరణం పాలయ్యారని తెలిసి చింతిస్తున్నానని తెలిపారు పవన్ కల్యాణ్. ప్రమాదంపై కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి సంతాపం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఓ ప్రకటన విడుదల చేశారు. ఏపీలోని అల్లూరి సీతారామరాజు జిల్లాలో బస్సు.. లోయలో పడి పలువురు యాత్రికులు మృతిచెందడం చాలా బాధాకరమని తెలిపారు. భద్రాచలం నుంచి అన్నవరం వెళ్తుండగా ఈ ప్రమాదం జరగడం దురదృష్టకరమని పేర్కొన్నారు. ఈ ఘటనలో గాయపడిన వారికి మెరుగైన చికిత్స అందజేసేలా చర్యలు తీసుకోవాలని ఏపీ ప్రభుత్వాన్ని కోరారు. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. మరణించిన వారి ఆత్మ శాంతించాలని భగవంతుడును ప్రార్థిస్తున్నానని అన్నారు. మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు.ప్రమాదంపై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత తీవ్ర విచారం వ్యక్తం చేశారు. మారేడుమిల్లి బస్సు ప్రమాద ఘటనా స్థలానికి హుటాహుటిన బయలుదేరి వెళ్లారు హోం మంత్రి. ప్రైవేటు బస్సు లోయలో పడి యాత్రికులు దుర్మరణం చెందడంపై విచారం వ్యక్తం చేశారు. గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించాలని అధికారులను ఆదేశించారు. బాధిత కుటుంబాలకు తమ ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా కల్పించారు హోం మంత్రి అనిత. బస్సు ప్రమాదంపై మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ప్రైవేటు బస్సు లోయలో పడి యాత్రికులు మృతిచెందిన వార్త తన మనసును తీవ్రంగా కలిచి వేసిందని తెలిపారు. గాయపడిన వారికి అవసరమైన వైద్యం అందించాలని అధికారులను ఆదేశించారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా కల్పించారు.

# ట్రాఫిక్ నియమాలు పాటిస్తేనే ప్రాణరక్షణ




**వరంగల్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ సుజాత**

**వరంగల్, 12 డిసెంబర్ 2025 (జై భీమ్ న్యూస్)**

దేశాయిపేట ప్రభుత్వ హైస్కూల్‌లో ట్రాఫిక్ భద్రత, రోడ్డు నియమాలు, వాటి ప్రాముఖ్యతపై అవగాహన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. విద్యార్థుల్లో ట్రాఫిక్ స్పృహ పెంపొందించడానికి భాగంగా వరంగల్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ కె. సుజాత ప్రత్యేకంగా హాజరై విలువైన సూచనలు అందించారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడిన సుజాత గారు, నేటి రోజుల్లో రోడ్డు ప్రమాదాలు పెరుగుతున్న వేళ, ప్రతి పౌరుడూ ట్రాఫిక్ నియమాల పట్ల అప్రమత్తంగా ఉండాలని చెప్పారు. "వాహనం నడిపే ప్రతి ఒక్కరి దగ్గర చెల్లుబాటు అయ్యే డ్రైవింగ్ లైసెన్స్ తప్పనిసరిగా ఉండాలి. ఇది కేవలం చట్టపరమైన నిబంధన మాత్రమే కాదు, మీ భద్రతకు మొదటి అడుగు కూడా" అని విద్యార్థులకు స్పష్టం చేశారు. ఆమె ఇంకా పేర్కొంటూ, రెండు చక్రాల వాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలి, నాలుగు చక్రాల వాహనదారులు సీటుబెల్ట్ నిర్లక్ష్యం చేయకూడదు అని తెలిపారు. ఈ చిన్న అలవాట్లు పెద్ద ప్రమాదాలను నివారిస్తాయని ఉదాహరణలతో వివరించారు. మద్యం సేవించి వాహనం నడపడం పూర్తిగా నిషేధమని, ఇది నేరం మాత్రమే కాదు, ప్రాణాలకు ప్రమాదమని పేర్కొన్న ఇన్‌స్పెక్టర్ సుజాత, లైసెన్స్ లేని వారు వాహనం నడపకూడదని, ముఖ్యంగా మైనర్ల వాహన నడపడం పూర్తిగా నిషేధితం అని కఠినంగా హెచ్చరించారు. వాహన యజమానులు తమ వాహనాలకు సరైన నంబర్ ప్లేట్లు అమర్చుకోవడం, బీమా, రిజిస్ట్రేషన్ పత్రాలు సకాలంలో ఉండేలా చూసుకోవాలని సూచించారు. ట్రాఫిక్ నియమాలు పాటించడం తమకు మాత్రమే కాకుండా, ఇతరుల భద్రతకూ అవసరమని, బాధ్యతగల పౌరుడిగా ప్రతి ఒక్కరూ ఈ విషయాల్లో అవగాహన కలిగి ఉండాలని ఆమె ప్రాముఖ్యతను వివరించారు. విద్యార్థులు నేర్చుకున్న ఈ విషయాలను తమ తల్లిదండ్రులకు మరియు సమాజంలోని పెద్దలకు కూడా తెలియజేయాలని పిలుపునిచ్చారు. అదనంగా, మహిళల భద్రత కోసం పనిచేస్తున్న షి టీమ్స్ సేవల గురించి కూడా వివరించారు. ఎలాంటి ఇబ్బందులు వచ్చినా, భయపడకుండా ఈ సేవలను వినియోగించుకోవాలని సుజాత యువతకు సూచించారు. విద్యార్థులు భద్రతతో పాటు విద్య మరియు ఇతర రంగాల్లోను మెరుగైన ప్రదర్శన చేయాలని ఆమె ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ హైస్కూల్ బోధనా సిబ్బంది, కమ్యూనిటీ ప్రతినిధులు మరియు సుమారు 150 మంది విద్యార్థులు పాల్గొని ఈ అవగాహన కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# "ఆశీర్వదించండి.. అభివృద్ధి చేసి చూపిస్తా"

**జయగిరి సర్పంచ్ అభ్యర్థి తాళ్లపెల్లి వెంకటేశ్వర్లు**



**హసన్‌పర్తి, 12 డిసెంబర్ 2025 (జై భీమ్ న్యూస్)**

గ్రామపంచాయతీ ఎన్నికల ప్రచారం చివరి దశకు చేరుకోవడంతో జయగిరి గ్రామంలో రాజకీయ వేడి పెరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ అభ్యర్థి తాళ్లపెల్లి వెంకటేశ్వర్లు గురువారం ప్రచారాన్ని వేగవంతం చేస్తూ గ్రామం అంతా తిరిగి ప్రజలతో మమేకమయ్యారు. మొదట గ్రామంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల అర్పించి రాజ్యాంగబద్ధ మార్గంలో గ్రామ అభివృద్ధి సాధించడమే తన లక్ష్యమని పేర్కొన్న ఆయన, అనంతరం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారంలో ప్రతి ఇంటికీ వెళ్లి పెద్దలు, మహిళలు, యువతతో మాట్లాడిన వెంకటేశ్వర్లు "మీ ఆశీర్వాదం ఉంటేనే అభివృద్ధి సాధ్యం. ఒక అవకాశం ఇవ్వండి%ొ% అభివృద్ధి ఎలా ఉండాలో చూపిస్తా" అని వినతిపూర్వకంగా కోరారు. గ్రామంలో ఎన్నో సంవత్సరాలుగా పరిష్కారం కాని సమస్యలను ప్రజలతో నేరుగా మాట్లాడి తెలుసుకుంటూ వాటిని శీఘ్రంగా పరిష్కరించేందుకు తాము సిద్ధంగా ఉన్నామని వివరించారు. ప్రత్యేకంగా గ్రామంలో తీవ్రంగా పెరిగిన కోతుల బెడదను ప్రజలు వాపోయినప్పుడు వెంటనే స్పందించిన వెంకటేశ్వర్లు, చిన్నపిల్లలు, మహిళలు భయపడే పరిస్థితిని పూర్తిగా తొలగించేలా కోతులను పట్టించి అడవి ప్రాంతాలకు తరలించే చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. అలాగే గత రెండేళ్లుగా బతుకమ్మ స్థలం కబ్జా కావడంతో జయగిరి మహిళలు రోడ్డుపైనే బతుకమ్మ ఆడుతున్న దుస్థితిని ప్రస్తావిస్తూ, "బతుకమ్మ తెలంగాణ స్త్రీ శక్తికి ప్రతీక. వచ్చే దసరాకల్లా శాశ్వత బతుకమ్మ స్థలాన్ని ఏర్పాటు చేస్తాం. జయగిరి మహిళల ఆత్మగౌరవాన్ని నిలబెడతాం" అని ఆయన నిశ్చయాన్ని వ్యక్తం చేశారు. గ్రామాభివృద్ధి కోసం శుద్ధి చేసిన తాగునీటి సరఫరా, రహదారుల అభివృద్ధి, వీధి దీపాల మరమ్మతులు, కాల్వల శుభ్రత, డ్రైనేజీ సమస్యల పరిష్కారం, యువతకు క్రీడావసతులు, వృద్ధులకు సంక్షేమ పథకాల అందుబాటు వంటి అనేక అంశాలను ప్రజలకు వివరించిన వెంకటేశ్వర్లు, అభివృద్ధి, పారదర్శకత, ప్రజాసేవలను ప్రధానంగా తీసుకుని పనిచేస్తామని చెప్పారు. వారి ప్రచారానికి గ్రామస్తులు విశేషంగా స్పందించగా, యువత పెద్ద సంఖ్యలో ప్రచారంలో పాల్గొన్నారు. మహిళలు తమ సమస్యలను నేరుగా చెప్పగలిగే అవకాశం రావడంతో సంతృప్తి వ్యక్తం చేశారు. చివరగా వెంకటేశ్వర్లు "జయగిరిని ఆదర్శ గ్రామంగా మార్చడమే నా లక్ష్యం. మీరు ఆశీర్వదిస్తే ఈ గ్రామం ఎలా మారుతుందో చూపిస్తా" అంటూ ప్రచారాన్ని ముగించారు.

# జాతీయ పురస్కారాలకు దరఖాస్తుల ఆహ్వానం


**తెలుగు వెలుగు సాహితీ వేదిక జాతీయ స్వచ్ఛంద సేవా సంస్థ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పొడిచెట్టి విష్ణువర్ధన్**

**హన్మకొండ, 12 డిసెంబర్ 2025 (జై భీమ్ న్యూస్)**



తెలుగు వెలుగు సాహితీ వేదిక జాతీయ స్వచ్ఛంద సేవా సంస్థ,కాళోజి తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ సంయుక్త ఆధ్వర్యంలో స్వామి వివేకానంద, నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని జాతీయ పురస్కారాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు తెలుగు వెలుగు సాహితీ వేదిక జాతీయ స్వచ్ఛంద సేవా సంస్థ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పొడిచెట్టి విష్ణువర్ధన్, జాతీయ చైర్మన్ పోలోజు రాజ్ కుమార్ ఆచార్య,కార్య నిర్వహణ కమిటీ చైర్మన్ డాక్టర్ వలబోజు మోహన్ రావు, కన్వీనర్ పొన్నెకంటి శ్రీనివాసాచారి, కో ఆర్డినేటర్ డాక్టర్ వేముల తిరుపతిరెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. స్వామి వివేకానంద ఇండియన్ ఐకాన్ పురస్కారం, నేతాజీ సుభాష్ చంద్రబోస్ ఇండియన్ ఐకాన్ పురస్కారం, స్పోర్ట్స్ ఇండియన్ ఐకాన్ పురస్కారం,యూత్ ఇండియన్ ఐకాన్ పురస్కారం,ఉమెన్ ఇండియన్ ఐకాన్ పురస్కారం,భారత స్ఫూర్తికిరీటీ పురస్కారం, నటరాజ పురస్కారం, మహానంది పురస్కారాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు, ఒరిస్సా, మహారాష్ట్ర, పాండిచ్చేరి రాష్ట్రాలకు చెందిన వారు దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈవెంట్ ఆర్గనైజర్స్, ఈవెంట్ మేనేజర్స్, డాన్స్ మాస్టర్లు, యాంకర్లు, సాహిత్యం, రచన, కవులు, కళాకారులు, సంగీతం, నృత్యం, భరతనాట్యం, కూచిపూడి, కోలాటం, చిత్రలేఖనం, శిల్పి, నాటకం, జానపదం, మిమిక్రీ, అవధానం, విద్య, వైద్యం, ఇంద్రజాలం, ముఖాభినయం, హరికథ, ఒగ్గు కథ,బుర్రకథ, రంగస్థలం కళాకారులు, వాస్తు, జ్యోతిష్యం, భక్తి, పురోహితం, యోగా, క్రీడా, సామాజిక సేవా, షార్ట్ ఫిలిం, పర్యావరణ పరిరక్షణ,సైన్స్ అండ్ టెక్నాలజీ, డోలక్, హార్మోనియం, భజన కళారంగం, వ్యవసాయం, కరాటే, మ్యాజిక్, టీవీ నాటక కళాకారులు, వాయిద్య కళాకారులు, యువజన మహిళా సంఘాలు, ఉపాధ్యాయ, ఉద్యోగ, విద్యార్థులు, గ్రామీణ అభివృద్ధి తదితర రంగాలలో పనిచేస్తున్న ప్రతిభావంతులైన వారు పురస్కారానికి దరఖాస్తు చేసుకోవచ్చని వారు తెలిపారు.దరఖాస్తులు ఈ నెల 31 వరకు పంపాలన్నారు. పురస్కారాల ప్రదానోత్సవ కార్యక్రమం జనవరి 25న వరంగల్ నగరంలో నిర్వహించనున్నట్లు తెలిపారు.పూర్తి వివరాలకు 9100174351, 9494400158 నంబర్లలో సంప్రదించాలన్నారు.

# హన్మకొండ సిద్ధులగుట్టలో కాలభైరవ జయంతి సందర్భంగా భక్తుల రద్దీ




**హన్మకొండ, 12 డిసెంబర్ 2025 (జై భీమ్ న్యూస్)**

హన్మకొండలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం సిద్ధులగుట్ట కాలభైరవ దేవస్థానం వద్ద ఈరోజు భక్తుల రద్దీ పెరిగిపోవడంతో పరిసర ప్రాంతం అంతా పండుగ వాతావరణాన్ని సంతరించుకుంది. అనగాష్టమి, కాలభైరవాష్టమి సందర్భంగా నిర్వహించిన కాలభైరవ జయంతి ఉత్సవాలు కోసం తెల్లవారుజామున నుంచే భక్తులు తండోపతండాలుగా తరలివచ్చారు. స్వయంభువుగా వెలసిన కాలభైరవుని దర్శించుకోవడానికి సిద్ధులగుట్ట మెట్లు, రోడ్లు భక్తులతో కిటకిటలాడాయి. బారులు తీరిన భక్తులు రెండు గంటలకు పైగా క్యూలైన్లలో వేచి ఉండి స్వామివారి దర్శనమందుకున్నారు. దేవాలయం ప్రాంగణాన్ని మొత్తం బంతిపూలతో అద్భుతంగా అలంకరించడంతో భక్తులు మంత్ర ముగ్ధులయ్యారు. తెల్లవారు జామున 3 గంటల నుంచే ప్రధాన పూజారి వినయ్ ఆధ్వర్యంలో కాలభైరవునికి అభిషేకాలు, అర్చనలు, ప్రత్యేక అలంకరణలు నిర్వహించారు. అనంతరం భక్తుల దర్శనార్థం దేవాలయ ద్వారాలు తెరవడంతో కొండపై భారీ రద్దీ నెలకొంది. ప్రత్యేక క్యూ లైన్లను ఏర్పాటు చేయడంతో దర్శన ప్రక్రియ సజావుగా సాగింది. కాలభైరవాష్టమి సందర్భంగా స్వామివారిని దర్శించుకుంటే గ్రహ దోషాలు, కుజ దోషాలు, ఇతర శాంతి సమస్యలు తొలగిపోతాయని ప్రజల్లో ఉన్న విశ్వాసంతో భక్తులు భారీ సంఖ్యలో గుట్టపై భైరవ దీపాలు వెలిగించారు. అష్టమి, అమావాస్య రోజుల్లో ప్రత్యేకంగా జరిగే అభిషేకాల్లో పాల్గొని కుటుంబ సమేతంగా ఆరోగ్యం, ఐశ్వర్యం, శాంతి కోరుతూ ప్రార్థనలు చేశారు. భక్తుల కోసం కొండపై అన్నదాన కార్యక్రమాలు ఏర్పాటు చేయగా, వేలాదిగా వచ్చిన ప్రజలు స్వామివారి దర్శనానంతరం ప్రసాదాలను స్వీకరించారు. అయ్యప్ప మాలలేసిన స్వాములు, ఓరుగల్లు నగర ప్రజలు, మహిళలు, కుటుంబ సభ్యులు కలిసి పెద్ద ఎత్తున పాల్గొనడంతో కాలభైరవ దేవస్థానం పరిసరాలు భక్తి సంద్రమై మారాయి. ఉత్సవాల్లో స్థానిక ప్రజా ప్రతినిధులు కూడా పాల్గొన్నారు. స్థానిక కార్పొరేటర్ రావుల కోమల కిషన్, 53వ డివిజన్ సోదా కిరణ్ తదితరులు స్వామివారి దర్శనమై ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులతో నిండిన సిద్ధులగుట్ట మొత్తం పండుగ వాతావరణాన్ని సంతరించుకోగా, ఈరోజు నిర్వహించిన కాలభైరవ జయంతి ఉత్సవాలు అత్యంత వైభవంగా జరిగాయి.

# రాజీతో సమస్యలను పరిష్కరించుకోండి

**వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్**



**వరంగల్, 12 డిసెంబర్ 2025 (జై భీమ్ న్యూస్)**

ఈ నెల 21వ తేదీ ఆదివారం జరగనున్న జాతీయ మెగా లోక్ అదాలత్‌ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ పిలుపునిచ్చారు. లోక్ అదాలత్ అవగాహన కోసం రూపొందించిన వాల్ పోస్టర్లను ఆయన శుక్రవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, క్రిమినల్ కంపౌండబుల్ కేసులు, సివిల్ తగాదాలు, ఆస్తి విభజన సమస్యలు, కుటుంబపరమైన మరియు వైవాహిక వివాదాలు, బ్యాంకు రికవరీ, విద్యుత్ చౌర్యం, చెక్ బౌన్స్ వంటి వివిధ రకాల రాజీ పడ్డగిన కేసులను లోక్ అదాలత్ ద్వారా తక్షణమే పరిష్కరించుకునే అవకాశం ఉందన్నారు. చిన్న చిన్న కేసులతో కోర్టు చుట్టూ తిరుగుతూ సమయం, డబ్బు వృథా చేసుకోవద్దని సూచించిన ఆయన, "రాజీయే రాజమార్గం" అని ప్రజలకు సందేశం ఇచ్చారు. జుడిషియల్ శాఖ అందిస్తున్న ఈ అవకాశాన్ని ప్రతి కక్షిదారుడు వినియోగించుకోవాలని కోరారు. జిల్లా వ్యాప్తంగా పోలీస్ అధికారులు, కోర్టు విధుల్లో ఉన్న కానిస్టేబుళ్లు, ఇతర సిబ్బంది కలిసి రాజీ అయ్యే అవకాశం ఉన్న కేసులను గుర్తించి, ఇరువర్గాల వారిని పిలిపించి కౌన్సిలింగ్ నిర్వహించి అవగాహన కల్పిస్తారని సీపీ తెలిపారు. తమ కేసుల్లో రాజీ కావాలనుకునే వారు సంబంధిత పోలీస్ అధికారులను సంప్రదించాలని సూచించారు. లోక్ అదాలత్ ద్వారా బాధితులకు త్వరితగతిన న్యాయం అందుతుందని కమిషనర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వరంగల్ ఏఎస్పీ శుభం, ఏసీపీ డేవిడ్ రాజు, ఇన్‌స్పెక్టర్లు రమేష్, కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ హామీలే తప్ప అమలు లేదు

హైదరాబాద్,డిసెంబర్12(జై భీమ్ న్యూస్): హైదరాబాద్ నగరంలోని మలక్‌పేట, యాకుత్‌పురా, చాంద్రాయణ గుట్ట నియోజకవర్గాల్లో గురువారం తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమెల్సీ కల్వకుంట్ల కవిత జాగృతి జనంబాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పలుచోట్ల ప్రజల సమస్యలను అడిగి తెలుసు కున్నారు. సైదాబాద్‌లో స్టీల్‌బ్రిడ్జి పనులను పరిశీలించి ఐదేళ్లుగా నిర్మాణం జరుగుతున్నా ఇంకా పూర్తి కాకపోవడం దారుణమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం హామీలు ఇవ్వడమే తప్ప నెరవేర్చిందేమీ లేదని విమర్శించారు. పాతబస్తీలో పర్యటిస్తే గోతులమయంగా మారిన రోడ్లు, 30ఏళ్ల క్రితం వేసిన మ్యాన్‌హోళ్లు తప్ప నూతన సీసీ రోడ్లు, డ్రైనేజీ పైపులైన్లు కనిపించడం లేదన్నారు. పురాణ షహర్ కాదు.. హమారా షహర్ అని, అందరితో సమానంగా అభివృద్ధి జరగాలని కోరారు. గౌలిపురా ముంపు ప్రాంతాల సమస్యను పరిష్కరించాలన్నారు. పాతబస్తీ అభివృద్ధికి ప్రభుత్వం తక్కువ బ్జడెట్ ఇచ్చి చిన్నచూపు చూస్తున్నదని ఆరోపించారు. ముసారాంబాగ్ చౌరస్తాలో ఎ?సీ, ఎస్‌టీ, బీసీ విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇవ్వకపోవడంతో దానిపై ఆధారపడిన చాలా మంది విద్యార్థులు చదువులకు దూరమయ్యే ప్రమాదముందని కవిత ఆందోళన వ్యక్తం చేశారు. హామీ ప్రకారం విద్యార్థులకు స్కూటీలు ఎప్పుడిస్తారని ప్రశ్నించారు. మలక్‌పేట వ్యవసాయ మార్కెట్‌ను సందర్శించి వ్యాపారులు, హమాలీలు ఎదుర్కొంటున్న సమస్యలు అడిగి తెలుసుకున్నారు. 42 ఎకరాల్లో విస్తరించి ఉన్న ఈ మార్కెట్‌లో కనీస సౌకర్యాలు, పారిశుధ్యంపై ప్రభుత్వం దృష్టి పెట్టాలని డిమాండ్ చేశారు. యాకుత్‌పుర నియోజకవర్గం సింగరేణి కాలనీ, ఖాజాబాగ్, చింతల బస్తీల్లో కవిత ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గుడిసెవాసులతో సమావేశం నిర్వహించారు.

# బస్సు ప్రమాదంపై ద మాధవ్ దిగ్భ్రాంతి

**అమరావతి,డిసెంబర్12(జై భీమ్ న్యూస్) :**

అల్లూరి జిల్లాలో బస్సు ప్రమాదంపై భాజపా రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రైవేటు బస్సు లోయలో పడి యాత్రికులు దుర్మరణం చెందడం పట్ల మాధవ్ విచారం వ్యక్తం చేశారు. బాధిత కుటుంబాలకు కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని తెలిపారు. బాధితులకు సాయం అందించాలని పార్టీ శ్రేణులను ఆదేశించారు.

# ప్రమాదస్థలిని పరిశీలించిన మంత్రి

అల్లూరిజిల్లా,డిసెంబర్12(జై భీమ్ న్యూస్): అల్లూరి సీతారామరాజు జిల్లాలో జరిగిన ఘోర ప్రమాదంలో 9 మంది మృతి చెందగా, పలువురికి గాయాలైన ఘటనలో క్షతగాత్రులను రాష్ట్ర రవాణాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి పరామర్శించారు. చింతూరు-మారేడుమల్లి ఘాట్‌రోడ్డు ప్రమాద స్థలిని రాంప్రసాద్‌రెడ్డి పరిశీలించారు. చింతూరు ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులను పరామర్శించారు. మృతుల కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం నుంచి రూ.5లక్షలు, క్షతగాత్రులకు రూ.2లక్షల పరిహారం ప్రకటించారు. ప్రమాదంలో గాయపడిన వారికి అందుతున్న వైద్య సేవలపై మంత్రి ఆరా తీశారు. మంత్రి వెంట స్థానిక ఎమ్మెల్యే మిరియాల శిరీషా దేవి, జిల్లా సబ్ కలెక్టర్ శుభం నోక్వాల్, ఇతర అధికారులు ఉన్నారు.

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE Jai Bheem

## గెలుపు-ఓటమి సహజం.. వివాదాలకు వెళ్లవద్దు : ఎస్సై ప్రవీణ్ కుమార్



**ఎల్కతుర్తి, 12 డిసెంబర్ 2025 (జై భీమ్ న్యూస్)**

ఎల్కతుర్తి మండలంలోని దామెర గ్రామంలో శుక్రవారం స్థానిక ఎస్సై ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో గ్రామ ప్రజలతో అవగాహన సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎన్నికల్లో గెలుపు-ఓటమి సహజమని, ఓడిన వారు మన వాళ్లే, గెలిచిన వారు కూడా మన గ్రామస్తులేనని, అందువల్ల పరస్పర విభేదాలు పెట్టుకోకుండా అన్నదమ్ముల్లా ఐక్యతతో ఉండాలని సూచించారు. రాజకీయ విభేదాలు పెంచుకోవడం వల్ల చివరికి కేసులు తప్ప మరేమీ లాభం ఉండదని హెచ్చరించిన ఆయన, ఎన్నికలు ముగిసిన తర్వాత అందరూ కలిసి గ్రామాభివృద్ధి కోసం పనిచేయాలని పిలుపునిచ్చారు. అదే విధంగా గ్రామంలో యువకులు మద్యం, గుట్కా, గంజాయి వంటి వ్యసనాలకు దూరంగా ఉండాలని, తల్లిదండ్రులు కూడా పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సూచించారు. రైతులు, యువకులు సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందని చెప్పారు. ఫోన్ ద్వారా బ్యాంక్ అకౌంట్లు, ఆధార్ నంబర్లు వంటి వ్యక్తిగత వివరాలు ఎవరికీ ఇవ్వకూడదని, అనుమానాస్పద కాల్స్ వచ్చిన వెంటనే పోలీసులకు తెలియజేయాలని కోరారు. సమాజ సేవకు అలవాటు పడుతూ, ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవరచుకోవాలని యువతను ఎస్సై ప్రవీణ్ కుమార్ ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో ఎస్సైతో పాటు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## మేడారం జాతరకు యుద్ధప్రాతిపదికన విద్యుత్ ఏర్పాట్లు

### ఎన్పీడీసీఎల్ డైరెక్టర్ ఆపరేషన్ టీ. మధుసూదన్



**ములుగు, డిసెంబర్ 12, 2025 (జై భీమ్ న్యూస్)**

లక్షలాది భక్తులు తరలివచ్చే మేడారం సమ్మక్క-సారలమ్మ జాతరకు యుద్ధప్రాతిపదికన విద్యుత్ సరఫరా ఏర్పాట్లు జరుగుతున్నాయని ఎన్పీడీసీఎల్ డైరెక్టర్ ఆపరేషన్ టీ. మధుసూదన్ తెలిపారు. జాతర విజయవంతం కావడానికి విద్యుత్ శాఖ కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. శుక్రవారం ములుగు సర్కిల్ పరిధిలోని నార్లాపూర్‌లో నిర్మాణంలో ఉన్న 33/11 కెవి సబ్‌స్టేషన్‌ను ప్రత్యక్షంగా పరిశీలించిన ఆయన, జరుగుతున్న పనుల పురోగతిని సమీక్షించారు. ఈ నెలాఖరులోపు సబ్‌స్టేషన్ పూర్తి అయ్యేలా సంబంధిత ఏజెన్సీలకు ఆదేశాలు జారీ చేశారు. తదుపరి నిర్వహించిన సమీక్షా సమావేశంలో అధికారులు ఇచ్చిన వివరాలను పరిశీలించి, ఈ నెల 31వ తేదీలోపు అన్ని విద్యుత్ ఏర్పాట్లను పూర్తిచేయాలని సూచించారు. నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ పడకూడదని, ముందస్తు ప్రణాళికతో పనిచేసి భక్తులకు ఎటువంటి ఇబ్బందులు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. "మేడారం కుంభమేళా తరహాలో జరగే ఈ భారీ జాతరలో విద్యుత్ సరఫరా అంతరాయం స్లయిటెస్ట్ గా కూడా ఉండకూడదు. అందుకోసం ప్రతి పని సమయానికి, అత్యుత్తమ నాణ్యతతో పూర్తిచేయాలి," అని డైరెక్టర్ టీ. మధుసూదన్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సిఈ ఆపరేషన్ కెలోత్ రాజు చౌహన్, ములుగు ఎస్ఈ ఆనందం, డి.ఈ ఆపరేషన్ పి. నాగేశ్వరరావు, డి.ఈ కన్స్ట్రక్షన్ సదానందం, పురుషోత్తం, ఏడీఈలు వేణుగోపాల్, సందీప్ పాటిల్, రాజేష్ తదితర అధికారులు పాల్గొన్నారు.

## భారతీయ యువసేవ సంఘం కోఆర్డినేటర్ నాళీ మధుసూదన్ యాదవ్ జన్మదిన వేడుకల్లో పాల్గొన్న మద్దిశెట్టి బృందం

**ప్రకాశం జిల్లా, 12 డిసెంబర్ 2025(జై భీమ్ న్యూస్)**

భారతీయ యువసేవ సంఘం సౌత్ ఇండియా కోఆర్డినేటర్ నాళీ మధుసూదన్ యాదవ్ జన్మదినం పురస్కరించుకొని ప్రకాశం జిల్లాలో నిర్వహించిన ప్రత్యేక





కార్యక్రమాల్లో మద్దిశెట్టి బృందం పాల్గొని శుభాకాంక్షలు తెలియజేసింది. వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించగా, ప్రధాన అతిథులుగా మద్దిశెట్టి బృంద సభ్యులు హాజరై మధుసూదన్ యాదవ్ కి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పల్లగాని శ్రీనివాసరావు గౌడ్ కూడా పాల్గొని జన్మదిన శుభాకాంక్షలు అందజేశారు. సంఘ సేవలో, యువత ప్రేరణలో, సేవా కార్యక్రమాల్లో చేసిన విశేష సేవలను ఈ సందర్భంగా అతిథులు ప్రశంసించారు.

# మడిపల్లి అభివృద్ధి పంథాలో కొత్త అధ్యాయం

### సర్పంచ్ అభ్యర్థిగా బుర్ర రంజిత్ కుమార్ రంగప్రవేశం

**హసన్ పర్తి, 12 డిసెంబర్ 2025 (జై భీమ్ న్యూస్)**

హన్మకొండ జిల్లా హసన్ పర్తి మండలం మడిపల్లి గ్రామ రాజకీయాల్లో ఈసారి కొత్త ఊపు మొదలైంది. గ్రామ సేవలో ముందుండి పనిచేసిన మాజీ ఉపసర్పంచ్, సేవాభావి నాయకుడు, ప్రజల మనిషి బుర్ర రంజిత్ కుమార్ బిఆర్ఎస్ పార్టీ తరఫున సర్పంచ్ అభ్యర్థిగా బరిలోకి దిగడంతో మడిపల్లి గ్రామ అభివృద్ధికి కొత్త దిశ ఏర్పడింది. గ్రామ సమస్యలను దగ్గరగా గమనిస్తూ, ప్రజల అడుగడుగునా ఉండి పరిష్కార మార్గాలు చూపడంలో రంజిత్ కీలక పాత్ర పోషించిన విషయం గ్రామానికి సుపరిచితం. మండల ఉపసర్పంచ్ ఫోరం అధ్యక్షుడిగా పనిచేస్తూ అనేక గ్రామాల తరఫున ప్రజా సమస్యలను అధికారుల ముందుకు తీసుకెళ్లడంలో ఆయన ప్రత్యేక గుర్తింపు పొందారు. ఉద్యమ సమయాల్లో ప్రజల కోసం నిలబడి, యువతను, రైతులను, మహిళలను ప్రోత్సహిస్తూ పనిచేసిన రంజిత్, ఉపసర్పంచ్‌గా ఉన్న కాలంలో మడిపల్లి గ్రామంలో పలు కీలక పనులను చేపట్టారు. మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్ సహకారంతో గ్రామ రహదారుల విస్తరణ, రవాణా సౌకర్యాల మెరుగుదల, శుద్ధమైన మంచినీటి సరఫరా, డ్రైనేజీ వ్యవస్థ అభివృద్ధి, అవసరమైన ప్రాంతాల్లో బోర్ల ఏర్పాటు, రైతుల కోసం రైతు వేదికల నిర్మాణం వంటి అనేక అభివృద్ధి పనులు పూర్తి చేసి గ్రామ ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరిచారు. ఈ సేవా కార్యక్రమాలు ఆయనకున్న అంకితభావానికి ప్రతీకగా నిలిచాయి. ప్రజలతో సమావేశమై సర్పంచ్ అభ్యర్థిగా తన అభిప్రాయాలను వెల్లడించిన రంజిత్ కుమార్ మాట్లాడుతూ ం "మడిపల్లిని అభివృద్ధి దిశగా దూసుకెళ్లే మోడల్ గ్రామంగా తీర్చిదిద్దడమే నా లక్ష్యం. గ్రామంలో ప్రతి కుటుంబం అభివృద్ధిలో భాగస్వామిగా మారాలి. మీ ఆశీర్వాదం లభిస్తే మరింత పెద్ద ఎత్తున మౌలిక వసతుల పనులు చేపడతాను" అని తెలిపారు. అలాగే గ్రామ ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని పలు కొత్త హామీలను ప్రకటించారు. "రైతుల కోసం రుణాలు, పంట బీమా పై అవగాహన శిబిరాలు ఏర్పాటు చేస్తాను%ౌ% పింఛన్‌కు అర్హులైన ఒక్కరినీ వదిలిపెట్టను%ౌ% గ్రామంలో తాగునీటి సమస్యను పూర్తిగా పరిష్కరించి, దోమల నివారణ కార్యక్రమాలను రెగ్యులర్‌గా నిర్వహిస్తాను%ౌ% అవినీతి లేని పారదర్శక పాలనను అమలు చేస్తాను" అని స్పష్టం చేశారు. అభివృద్ధి, నిష్పాక్షిక పాలన, గ్రామ ప్రజల సంక్షేమం అనే మూడు స్తంభాలపై పనిచేస్తానని ప్రజలకు హామీ ఇస్తూ, "మన గ్రామం మన బాధ్యత%ౌ% మీ ఒక్కో ఓటు మడిపల్లి భవిష్యత్తుకు బలం" అని రంజిత్ గ్రామస్తులను పిలుపునిచ్చారు. ఈసారి డీఆర్ఎస్ పార్టీ సర్పంచ్ పోటీతో పాటు వార్డ్ సభ్యుల స్థానాల్లో కూడా బలంగా బరిలోకి దిగుతోంది. మడిపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ వార్డ్ అభ్యర్థులుగా అరికెల రంజిత్ కుమార్, చిట్యాల బాలచందర్, ముంజ అనిల్, అలుగోజు కృష్ణవేణి, జక్కుల శ్రవణ్ కుమార్, బుర్ర ఉమాదేవి రాజు,



ముంజ నవీన్, ముంజ మహేందర్, కాందారి కళ్యాణి శ్రీరాములు, కాందారి శైలజ ఆంజనేయులు. గ్రామం మొత్తం అభివృద్ధి భావనతో ఏకమై ముందుకు సాగాలని పార్టీ నాయకులు పిలుపునిచ్చారు. అభివృద్ధి, పారదర్శకత, ప్రజల సేవ ప్రధాన అజెండాగా బిఆర్ఎస్ పార్టీ ముందుకు రావడంతో మడిపల్లి రాజకీయాలు ఇప్పటికే హీటెక్కాయి. ప్రజలు కూడా ఈసారి అభివృద్ధిని కేంద్ర బిందువుగా చేసుకొని ఓటు వేస్తామని స్పష్టం చేస్తుండడంతో ఈ ఎన్నిక ఫలితాలు ఆసక్తికర మలుపుతిప్పనున్నాయి.

# గ్రామాభివృద్ధికి కాంగ్రెస్‌కు ఓటేయండి : ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు





**హన్మకొండ జిల్లా, 12 డిసెంబర్ 2025 (జై భీమ్ న్యూస్)**

హన్మకొండ జిల్లా ఐనవోలు మండల పరిధిలోని ఐనవోలు, పున్నేల్, ఒంటిమామిడిపల్లి, ఉడుతగూడెం, లింగమొరిగూడెం, రాంనగర్, నందనం, కక్కిరాలపల్లి గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించేందుకు గురువారం ఇంటింటి ప్రచార కార్యక్రమం నిర్వహించారు. వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు, టెస్కాబ్ క్యాబ్ ఛైర్మన్ మార్నేనీ రవీందర్ రావు ఈ కార్యక్రమంలో పాల్గొని ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ, గ్రామాల్లో అభివృద్ధి కొనసాగాలంటే కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించడం అత్యవసరమని స్పష్టం చేశారు. పేద ప్రజల కడుపు నింపే సన్న బియ్యం పంపిణీ, కొత్త రేషన్ కార్డుల మంజూరు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, గృహ అవసరాలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇళ్లు, ఇందిరమ్మ చీరలు వంటి పథకాలు కేవలం కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యమయ్యాయని గుర్తుచేశారు. రాష్ట్రానికి ఇంకా మూడు సంవత్సరాలు కాంగ్రెస్ పాలన ఖాయమని, ఎమ్మెల్యేగా తాను ఉన్నంత వరకు ప్రతి గ్రామాన్ని సమగ్రంగా అభివృద్ధి చేసే బాధ్యత తనదేనని పేర్కొన్నారు. ఇతర పార్టీ అభ్యర్థులు గెలిస్తే గ్రామానికి నష్టం తప్పదని, ప్రభుత్వం వద్దకు లేదా ఎమ్మెల్యే వద్దకు వారు వెళ్లలేకపోవడం వలన అభివృద్ధి పనులు పూర్తిగా నిలిచిపోతాయని గ్రామస్తులకు హెచ్చరించారు. డబ్బు, మద్యం ఆకర్షణకు లోనై ఓటు వేస్తే గ్రామం వెనక్కి పడిపోతుందని చెప్పారు. ఈ ఎన్నికలు గ్రామాభివృద్ధికి సంబంధించినవని, గ్రామ భవిష్యత్తు ప్రజల చేతుల్లోనే ఉందని గుర్తుచేస్తూ, పని చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి మద్దతు ఇవ్వాలని కోరారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ, 25 లక్షల మంది రైతులకు 21 వేల కోట్ల రుణమాఫీ, 9 రోజుల్లో 9 వేల కోట్ల పెట్టుబడి సాయం, సన్నాలకు 500 రూపాయల బోనస్, వ్యవసాయానికి ఉచిత విద్యుత్ వంటి పథకాలు తెలంగాణలోనే కాక దేశంలోనే ఆదర్శంగా నిలుస్తున్నాయని తెలిపారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, సన్న బియ్యం పంపిణీ, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇల్లు వంటి సంక్షేమ పథకాలు ప్రజల భవిష్యత్తును మరింత భద్రపరిచే దిశగా సాగుతున్నాయని చెప్పారు. గ్రామాల్లో సీసీ రోడ్లు నిర్మించాలన్నా, ఇళ్లు రావాలన్నా, శాశ్వత అభివృద్ధి జరగాలన్నా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులకే ఓటు వేయాలని ఎమ్మెల్యే నాగరాజు ప్రజలను కోరారు. ఈ ఇంటింటి ప్రచార కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచ్ అభ్యర్థులు, వార్డు సభ్యులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు, మహిళలు, గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# బాధితులకు సకాలంలో.. పరిహారం అందించాలి

### హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్

**హన్మకొండ, 12 డిసెంబరు 2025 (జై భీమ్ న్యూస్)**

హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లో జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అత్యాచార కేసుల్లో బాధితులకు పరిహారం చెల్లింపు ప్రక్రియపై వివిధ శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ బాధితులకు పరిహారం సకాలంలో అందేలా చర్యలు వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. సమావేశంలో జిల్లాలో నమోదైన అత్యాచార కేసుల సంఖ్య, ఛార్జ్‌షీట్ దాఖలు చేయడానికి పట్టే సమయం, పెండింగ్‌లో ఉన్న కేసులు, బాధితులకు ఇప్పటి వరకు చెల్లించిన పరిహారం వంటి అంశాలను కలెక్టర్ సమగ్రంగా సమీక్షించారు. జిల్లా సంక్షేమ అధికారి జయంతి, ఇతర అధికారులు ఈ వివరాలను కలెక్టర్‌కు తెలియజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ అత్యాచార బాధితులకు పరిహారం చెల్లింపులో ఎలాంటి ఆలస్యం జరగకుండా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ప్రతి రెండు నెలలకు కమిటీ సమావేశం తప్పనిసరిగా నిర్వహించాలనీ, ఆ సమావేశాల్లో చర్చించాల్సిన అంశాలను ముందుగానే తెలియజేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అత్యాచార ఘటనలను అరికట్టేందుకు గ్రామాలు, పాఠశాలలు, కాలనీల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం అత్యవసరమని సూచించారు. ఈ సమావేశంలో సాంఘిక సంక్షేమ శాఖ డీడీ నిర్మల, గిరిజన సంక్షేమ శాఖ అధికారి ప్రేమకళ, బీసీ సంక్షేమ శాఖ అధికారి నరసింహస్వామి, సీఎంవో సుదర్శన్ రెడ్డి, సీసీఆర్బీ ఇన్స్పెక్టర్ సంజీవ్ రావు, ఇన్‌చార్జ్ డిసీపీవో ఎస్. ప్రవీణ్ కుమార్, ఈవో సింధురాణి, డివిఆక్ట్ కన్సలర్ పావని, భరోసా ఎస్సై కే. శ్రీలత, పీఎంహెచ్ఎన్ డాక్టర్ రూబీనా, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు ఇందిర, శైలజ, మానస, స్వర్ణ, రజిత తదితరులు పాల్గొన్నారు.



# భార్యాభర్తల మధ్య గొడవలు

### మామను కత్తితో పొడిచి చంపిన అల్లుడు

**పటాన్‌చెరు,డిసెంబర్12(ఆర్ఎన్ఎ):**

సంగారెడ్డి జిల్లాలో దారుణం చోటు చేసుకుంది. మామను అల్లుడు కత్తితో పొడిచి చంపడం స్థానికంగా కలకలం రేపింది. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. జిల్లాలోని అమీన్‌పూర్ పోలీస్ స్టేషన్ పరిధి బీరంగూడ కమాన్ సమీపంలో నివాసముండే చంద్రయ్య (58)ను అల్లుడు రామకృష్ణ కత్తితో పొడిచి హతమార్చాడు. రామకృష్ణకు భార్యకు మధ్య మనస్పర్ధలు రావడంతో గత మూడు నెలలుగా భార్య తల్లి గారి ఇంటి వద్ద ఉంటున్నది. గురువారం సాయంత్రం చంద్రయ్య ఇంటికి రామకృష్ణ వచ్చి భార్యతో గొడవ పడుతుండగా చంద్రయ్య వారిని వారించాడు. ఆగ్రహానికి గురైన రామకృష్ణ అంతు చూస్తానని ఇంటికి వెళ్లి కత్తి తీసుకొని వచ్చి చంద్రయ్యను పొడిచి హత్య చేశాడు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని సీఐ తెలిపారు.

# గ్రామపంచాయతీ రెండో విడత ఎన్నికల ఏర్పాట్లపై కలెక్టర్ సత్య శారద సమీక్ష

**గీసుకొండలో డిస్ట్రిబ్యూషన్ సెంటర్లు, హరిత పోలింగ్ స్టేషన్ల పరిశీలన**

**వరంగల్ జిల్లా, 12 డిసెంబర్ 2025 (జై భీమ్ న్యూస్)**



రెండవ సాధారణ గ్రామ పంచాయతీ ఎన్నికల రెండో విడత పోలింగ్ డిసెంబర్ 14 ఆదివారం జరుగనున్న నేపథ్యంలో వరంగల్ జిల్లా మొత్తం ఎన్నికల ఏర్పాట్లు వేగవంతం అయ్యాయి. ఈ నేపథ్యంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద శుక్రవారం గీసుకొండ మండలంలో ఏర్పాటు చేసిన పోలింగ్ మెటీరియల్ డిస్ట్రిబ్యూషన్ సెంటర్‌తో పాటు మండలంలో ఏర్పాటు చేసిన హరిత పోలింగ్ స్టేషన్లను స్వయంగా సందర్శించి సమగ్రంగా పరిశీలించారు. పోలింగ్ మెటీరియల్ పంపిణీ పూర్తిగా సమయపాలనతో, పారదర్శకంగా జరగాలని, డిస్ట్రిబ్యూషన్ సెంటర్ వద్ద పోలింగ్ సిబ్బంది రాకపోకలు సజావుగా సాగేందుకు క్యూలైన్లు, సహాయ కేంద్రాలు, పార్కింగ్ స్థలాలు, భద్రతా ఏర్పాట్లను మరింత బలోపేతం చేయాలని ఆమె సంబంధిత అధికారులకు సూచించారు. అనంతరం హరిత (గ్రీన్) పోలింగ్ స్టేషన్లను పరిశీలించిన కలెక్టర్ సత్య శారద, పర్యావరణహిత చర్యల అమలు సంతోషకరమని పేర్కొంటూ, ఓటర్ల సౌకర్యాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు. ముఖ్యంగా బూత్ పరిసరాల్లో శుభ్రత, తాగునీటి సదుపాయం, మహిళలు%–%వృద్ధులు%–%వికలాంగులకు ప్రత్యేక వసతులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. బూత్ ప్రాంగణంలో గ్రీన్ థీమ్ అమలు, చెట్లు%–%మొక్కల ఏర్పాటు మంచి చర్యలేనని చెప్పిన ఆమె, ఓటర్లు ఎలాంటి అసౌకర్యం లేకుండా పోలింగ్ ప్రక్రియలో పాల్గొనేలా వసతులను మరింత మెరుగుపరచాలని సూచించారు. పోలింగ్ మరియు కౌంటింగ్ ఒకే రోజు నిర్వహించనున్న నేపథ్యంలో విద్యుత్, ఇంటర్నెట్, భద్రతా ఏర్పాట్లు ముందుగానే పూర్తిచేసి ఎలాంటి ఆటంకాలు రాకుండా చూడాలని కలెక్టర్ ఆదేశించారు. ఎన్నికలు ప్రశాంతంగా, నిష్పక్షపాతంగా సాగేందుకు ప్రతి అధికారి తన బాధ్యతను సంపూర్ణ నిబద్ధతతో నిర్వర్తించాలని ఆమె స్పష్టం చేశారు. ఈ పరిశీలన కార్యక్రమంలో వరంగల్ ఆర్డీవో సుమ, జడ్పీ సీఈవో రామ్ రెడ్డి, గీసుకొండ తహసిల్దార్ రియాజ్ ఉద్దీన్, ఎంపిడిఓ తదితర అధికారులు కలెక్టర్‌తో పాటు ఉన్నారు.

# అధికార కాంగ్రెస్ అభ్యర్థుల విజయం అవసరం

**పరకాల అభివృద్ధికి రేవూరి ప్రకాశ్ రెడ్డి కీలకం**

**గ్రామ పంచాయతీల ఆదర్శ అభివృద్ధికి అధికార పార్టీ అవశ్యం**

**యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మాదాసి శ్రీధర్**



**ఆత్మకూర్, డిసెంబర్ 12 (జై భీమ్ న్యూస్)**

గ్రామ పంచాయతీలు ఆదర్శంగా అభివృద్ధి చెందాలంటే అధికార కాంగ్రెస్ పార్టీ సర్పంచ అభ్యర్థులను గెలిపించడం తప్పనిసరని పరకాల నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మాదాసి శ్రీధర్ స్పష్టం చేశారు. శుక్రవారం గాంధీభవన్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీధర్ మాట్లాడుతూ, పరకాల నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో అధికార పార్టీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపిస్తేనే రాష్ట్ర నిధులు, ఎమ్మెల్యే కోట నిధులు పుష్కలంగా లభిస్తాయని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా సంక్షేమ ప్రభుత్వంగా నిలుస్తూ రైతులకు 2 లక్షల రుణమాఫీ, ప్రతి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రేషన్ బియ్యం, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, సన్న బియ్యం పంపిణీ వంటి కీలక పథకాలను అమలు చేస్తోందని కొనియాడారు. ప్రజల ఇంటింటికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలను తీసుకెళ్లి, కాంగ్రెస్ అభ్యర్థులకు మద్దతు సమీకరించాలని కార్యకర్తలకు ఆయన పిలుపునిచ్చారు. పరకాల నియోజకవర్గ అభివృద్ధి మొత్తం ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి కృషివల్లే సాధ్యమవుతుందన్నారు. చదువుకున్న యువతకు ఉపాధి శిక్షణతో పాటు ఉద్యోగావకాశాలు కల్పించేందుకు ఎమ్మెల్యే భరోసా ఇస్తున్నారని ప్రశంసించారు. టిఆర్ఎస్ ప్రభుత్వం గత పదేళ్లలో చేసిన దోపిడీలు, దౌర్జన్యాలు ప్రజలకు వివరించాలని శ్రీధర్ సూచించారు. టిఆర్ఎస్ అభ్యర్థులకు ఓట్లు వేస్తే "బూడిదలో పోసిన పన్నీరు లాంటిదే" అవుతుందని, అభివృద్ధి పూర్తిగా అడ్డుకడతుందని హెచ్చరించారు. యువత, మేధావులు, ఉద్యోగులు ఒక్కసారి ఆలోచించి కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపిస్తే గ్రామాలు అభివృద్ధి, సంక్షేమంతో కళకళలాడుతాయని అన్నారు. ఈ సమావేశంలో యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# విద్యా బలోపేతానికి ప్రజా ప్రభుత్వం కృషి ప్రశంసనీయం

**ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి**

**ఓయూ తరహాలో కేయూకు కూడా నిధుల కేటాయింపుకు జిల్లా ప్రజా ప్రతినిధుల సమిష్టి ప్రయత్నం**

**రిటైర్డ్ ప్రొఫెసర్ల, ఉద్యోగ సంఘాల అభినందనలు**





**హన్మకొండ, 12 డిసెంబర్ 2025 (జై భీమ్ న్యూస్)**

ఉన్నత విద్యా వ్యవస్థను మరింత బలోపేతం చేయడానికి తెలంగాణ ప్రజా ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు అభినందనీయమని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యుడు నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. కాకతీయ విశ్వవిద్యాలయ గెస్ట్‌హౌస్‌లో రిటైర్డ్ ప్రొఫెసర్స్ అసోసియేషన్ (కేయూ ఆర్టీఎ), రిటైర్డ్ నాన్-టీచింగ్ ఎంప్లాయీస్ అసోసియేషన్ ఆహ్వానంపై జరిగిన సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. సమావేశంలో మాట్లాడుతూ ఎమ్మెల్యే నాయిని, ఉస్మానియా విశ్వవిద్యాలయ అభివృద్ధికి సీఎం రేవంత్ రెడ్డి 1000 కోట్ల రూపాయలు మంజూరు చేసిన నిర్ణయం రాష్ట్ర విద్యా రంగానికి నూతన శకం తెరుస్తుందని అన్నారు. అదే ధోరణిలో కాకతీయ విశ్వవిద్యాలయ అభివృద్ధికి కూడా ప్రభుత్వం సరైన ప్రాధాన్యత ఇవ్వాలని రిటైర్డ్ ప్రొఫెసర్లు, విశ్రాంత ఉద్యోగ సంఘాలు కోరినట్టు తెలిపారు. గత రెండు దశాబ్దాలుగా రాష్ట్ర విశ్వవిద్యాలయాలు నిర్లక్ష్యానికి గురైన నేపథ్యంలో, ఉత్తర తెలంగాణ విద్యార్థుల ఉన్నత విద్య అవకాశాలను మెరుగుపరిచేందుకు కేయూకు ప్రత్యేక నిధులు అత్యవసరమని సంఘాల ప్రతినిధులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. ఈ ప్రతిపాదనకు ఎమ్మెల్యే నాయిని సానుకూలంగా స్పందిస్తూ, "ఓయూ మాదిరిగానే కేయూ అభివృద్ధి నిధుల కోసం మా జిల్లాలోని ఎమ్మెల్యేలు, ఎంపీలు, మంత్రులు కలిసి సమగ్రంగా చొరవ తీసుకుంటాం. కాకతీయ విశ్వవిద్యాలయాన్ని మళ్లీ విద్యా కేంద్రబిందువుగా నిలుపేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉంది" అని తెలిపారు. యూనివర్సిటీ పెన్షనర్ల సమస్యల పరిష్కారంలో ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి చూపిన చొరవను రెండు సంఘాలు ప్రత్యేకంగా ప్రశంసించాయి. తమ సమస్యలను ప్రభుత్వం దృష్టికి చేర్చడంలో కీలక పాత్ర పోషించినందుకు ఎమ్మెల్యేకు సంఘ నాయకులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్లు సదానందం, కూరపాటి వెంకట్ నారాయణ, రవీందర్, ఎర్రగట్టు స్వామి, ఎర్రం రామ్ రెడ్డి, సమ్మయ్య, కందకట్ల సుధాకర్ పాల్గొన్నారు. అలాగే విశ్రాంత ఉద్యోగ సంఘ నాయకులు నాగేశ్వరరావు, కృష్ణమాచారి, ప్రభాకర్, మల్లయ్య, మల్లికార్జున తదితరులు హాజరయ్యారు.

# సామాజిక ప్రజాస్వామ్య పరిరక్షణ మనందరి బాధ్యత : ప్రొఫెసర్ ఎం. కోదండరాం



**హనుమకొండ, డిసెంబర్ 12(జై భీమ్ న్యూస్)**

పింగిళి ప్రభుత్వ మహిళా కళాశాల (స్వయం ప్రతిపత్తి), హనుమకొండలో "ఇండియా ఏ 2047 : రియాలిజింగ్ ది విషన్ అఫ్ ఎ డెవలప్డ్, ఈక్విటబుల్ అండ్ సస్టైనబుల్ రిపబ్లిక్ " అనే అంశంపై తెలంగాణ స్టేట్ కౌన్సిల్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ (టిఎస్ సిహెచ్ఈ) ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ సోషల్ సైన్స్ రీసెర్చ్ (ఐసిఎస్ఎస్ఆర్ సహకారంతో రాజనీతి శాస్త్ర విభాగం నిర్వహించిన రెండు రోజుల జాతీయ సదస్సు ఈ రోజు ఘనంగా ముగిసింది. కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ లెఫ్టినెంట్ ప్రొఫెసర్ బి. చంద్రమౌళి అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఉస్మానియా విశ్వవిద్యాలయ విశ్రాంత రాజకీయ శాస్త్ర ప్రొఫెసర్ ఎం. కోదండరాం మాట్లాడుతూ, "భారతదేశం సంపూర్ణ ప్రజాస్వామ్య దేశంగా నిలవాలంటే సామాజిక న్యాయం, ఆర్థిక సమానత్వం తప్పనిసరి" అని అన్నారు. విద్యార్థుల్లో ప్రశ్నించే తత్వాన్ని పెంపొందించడంలో ఇలాంటి సదస్సులు కీలకమని అభిప్రాయపడ్డారు. హక్కులతో పాటు బాధ్యతలను స్వీకరించాల్సిన అవసరాన్ని ఆయన గుర్తుచేశారు. "సామాజిక ప్రజాస్వామ్య పరిరక్షణ మనందరి బాధ్యత" అని స్పష్టం చేశారు. విశిష్ట అతిథి, ఆంధ్రప్రదేశ్ సేవ్ ఎడ్యుకేషన్ కమిటీ కన్వీనర్ మరియు ఆల్ ఇండియా ఫోరమ్ ఫర్ రైట్ టు ఎడ్యుకేషన్ ప్రతినిధి డి. రమేష్ పట్నాయక్ మాట్లాడుతూ, భారత్ ఏ2047 లక్ష్యాలను చేరుకోడంలో విద్యాసంస్థలు సమాజ మార్పుకు ప్రధాన సాధనాలుగా నిలుస్తాయని పేర్కొన్నారు. జాతి సమగ్రత, సామాజిక సమైక్యత, గణతంత్ర పరిరక్షణకు కుటుంబ వ్యవస్థ మూలాధారమని చెప్పారు. పెస్టిసైడ్ ఆక్షన్ నెట్‌వర్క్ ఇండియా పబ్లిక్ పాలసీ నిపుణుడు ప్రొఫెసర్ దొంతి నరసింహారెడ్డి మాట్లాడుతూ, 100 ఏళ్ల స్వాతంత్రోత్సవాల నాటికి సమానత్వం, సుస్థిర అభివృద్ధి కలిగిన భారత నిర్మాణంలో పర్యావరణ పరిరక్షణ కీలకమని అన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ బి. చంద్రమౌళి మాట్లాడుతూ, పింగిళి మహిళా కళాశాల స్వర్ణోత్సవాల సందర్భంగా నిర్వహించిన ఈ సెమినార్, భారత్ ఏ2047 లక్ష్యాలకు అనుగుణంగా విద్య, నైపుణ్యాలు, ఉపాధి అవకాశాలు, పరిశోధనా ఆసక్తులను పెంపొందించడంలో దోహదపడుతుందని తెలిపారు. 2047 నాటికి భారతదేశం అభివృద్ధి చెందిన, మిగులు బడ్జెట్ దేశంగా ఎదగాలని ఆకాంక్షించారు. సెమినార్ కన్వీనర్ డా. సామ్యూల్ ప్రవీణ్ కుమార్ రెండు రోజుల జాతీయ సదస్సు నివేదికను సమర్పించారు. మొత్తం 46 పరిశోధనా పత్రాలు అందడం గర్వకారణమని చెప్పారు. సెమినార్ నిర్వహణలో సహకరించిన ప్రిన్సిపాల్, బోధన%–%బోధనేతర సిబ్బందికి ధన్యవాదాలు తెలిపారు. అతిథులందరిని శాలువాలు, పుష్పగుచ్ఛాలు, జ్ఞాపికలతో ఘనంగా సన్మానించారు. అనంతరం వివిధ కళాశాలల పరిశోధకులు, అధ్యాపకులు, ఔత్సాహికులు టెక్నికల్ సెషన్లలో తమ పత్రాలను సమర్పించారు. పాల్గొన్న అందరికీ అతిథుల చేతుల మీదుగా సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో నల్సార్ యూనివర్సిటీ ప్రొఫెసర్ వాగేషన్, ట్రాన్స్‌జెండర్ రచయిత మందరబోయిన, వైస్ ప్రిన్సిపాల్ సుహాసిని, ఐక్యూఎసి కోఆర్డినేటర్ డా. సురేష్ బాబు, అకడమిక్ కోఆర్డినేటర్ డా. ఎం. అరుణ, అధ్యాపకులు పి.డి. సుజాత, ఎస్. మధు, డా. కె. శ్రీనివాస్, డా. రామకృష్ణారెడ్డి, డా. పి. పద్మ, అలాగే వివిధ విభాగాధిపతులు, సిబ్బంది, ఇతర కళాశాలల అధ్యాపకులు, పరిశోధకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# కేయూలో 'ఆంటీ సెక్సువల్ హరాస్మెంట్ సెల్' ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం : పోస్టర్ విడుదల




**హన్మకొండ, డిసెంబర్ 12(జై భీమ్ న్యూస్)**

కాకతీయ విశ్వవిద్యాలయ ఆంటీ సెక్సువల్ హరాస్మెంట్ సెల్ ఆధ్వర్యంలో ఈ నెల 20వ తేదీ విశ్వవిద్యాలయం సెనెట్ హాల్‌లో అవగాహన కార్యక్రమం నిర్వహించనున్నట్లు వేదన సెల్ సంచాలకులు డాక్టర్ ఆర్. మేఘనా రావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి సంబంధించిన అధికారిక పోస్టర్‌ను కాకతీయ విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ ఆచార్య కే. ప్రతాప్ రెడ్డి, రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రం సంయుక్తంగా విడుదల చేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన అధికారులు, విశ్వవిద్యాలయంలో లింగ వివక్ష, లైంగిక వేధింపుల నిర్మూలన దిశగా అవగాహన కార్యక్రమాలు అత్యంత కీలకమని పేర్కొన్నారు. డాక్టర్ మేఘనా రావు వివరాల ప్రకారం, కార్యక్రమం లో భాగంగా షార్ట్ ఫిల్మ్ పోటీలు, రంగోలి పోటీలు కూడా నిర్వహించబడుతున్నాయి. ఈ పోటీలు డిసెంబర్ 18న కాకతీయ విశ్వవిద్యాలయ ఇంజనీరింగ్ కళాశాల (కో-ఎడ్యుకేషన్) ప్రాంగణంలో జరగనున్నాయి. విజేతలకు మొదటి, రెండవ, మూడవ బహుమతులు ప్రదానం చేయనున్నట్లు ఆమె తెలిపారు. విశ్వవిద్యాలయ విద్యార్థుల్లో లైంగిక వేధింపులపై అవగాహన పెంపుదలకు, సురక్షిత వాతావరణం కల్పించేందుకు ఈ కార్యక్రమాలు ఉపయోగపడతాయని నిర్వాహకులు పేర్కొన్నారు.

# దక్షిణాసియా పారా హ్యాండ్‌బాల్ ఛాంపియన్‌షిప్‌లో కాకతీయ యూనివర్సిటీ విద్యార్థుల విశిష్ట విజయం

**హన్మకొండ, డిసెంబర్ 12 (జై భీమ్ న్యూస్)**



శ్రీలంకలోని రత్నాపురలో డిసెంబర్ 6 మరియు 7 తేదీల్లో నిర్వహించిన "ఫస్ట్ సౌత్ ఆసియన్ పారా హ్యాండిబాల్ ఛాంపియన్షిప్" లో కాకతీయ విశ్వవిద్యాలయ విద్యార్థులు తమ ప్రతిభతో మెరిశారు. భారత తరఫున పాల్గొన్న ఇద్దరు కేయూ విద్యార్థులు అంతర్జాతీయ స్థాయిలో విశిష్ట విజయాలు నమోదు చేసి విశ్వవిద్యాలయానికి గర్వకారణమయ్యారు. ఇందులో భాగంగా, ఇండియన్ విమెన్ టీమ్ లో పాల్గొన్న పరిశోధక విద్యార్థిని డాక్టర్ డి. రమాదేవి అద్భుత ప్రదర్శనతో గోల్డ్ మెడల్ సాధించగా, ఇండియన్ మేల్ టీమ్ లో పాల్గొన్న ముప్పిడి రాజ్ కుమార్ ప్రతిభతో సిల్వర్ మెడల్ తన ఖాతాలో వేసుకున్నారు. ఈ విజయాలను విశ్వవిద్యాలయ డిసేబుల్డ్ సెల్ సంచాలకులు డాక్టర్ ఎ. రాజు ఒక ప్రకటనలో వెల్లడించారు. విద్యార్థుల ఈ అంతర్జాతీయ విజయంపై కాకతీయ విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ ఆచార్య కే. ప్రతాప్ రెడ్డి, రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రం, స్పోర్ట్స్ బోర్డు కార్యదర్శి ఆచార్య వై. వెంకయ్య, పాలక మండలి సభ్యురాలు డాక్టర్ బి. రమతో పాటు పలువురు బోధనా-బోధనేతర సిబ్బంది, పరిశోధకులు మరియు విద్యార్థులు హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ఈ విజయాలు కేయూ విద్యార్థుల ప్రతిభ, కృషిని ప్రతిఫలించడమే కాకుండా, విశ్వవిద్యాలయం క్రీడా రంగంలో విద్యార్థులకు అందిస్తున్న ప్రోత్సాహం, సదుపాయాలకు నిదర్శనమని విశ్వవిద్యాలయం పేర్కొంది.

# బస్సు ప్రమాదంపై కలెక్టర్ ఆరా


**అల్లూరిజిల్లా,డిసెంబర్12(జై భీమ్ న్యూస్):**

అల్లూరి సీతారామరాజు జిల్లా చింతూరు మండలం తులసిపాకలు ఘాట్ రోడ్‌లో జరిగిన బస్సు ప్రమాదంపై ఎప్పటికప్పుడు అధికారులతో అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ దినేశ్ కుమార్ సమీక్షిస్తున్నారు. ఈ సందర్భంగా మీడియాతో కలెక్టర్ దినేశ్ కుమార్ మాట్లాడారు. అన్నవరం నుంచి అరకు మీదుగా భద్రాచలం వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగిందని తెలిపారు. శుక్రవారం తెల్లవారు జామున ఈ ఘటన జరిగిందని వెల్లడించారు. బస్సులో ఉన్న వారిలో ఇప్పటివరకు 10 మంది చనిపోయారని తెలిపారు. మొత్తం 22 మంది ప్రయాణికులు తీవ్రంగా గాయపడ్డారని వివరించారు. మరికొంతమంది పరిస్థితి విషమంగా ఉందని చెప్పుకొచ్చారు. బస్సు ప్రమాద ఘటనలో మృతుల సంఖ్య పెరిగే అవకాశాలు ఉన్నాయని తెలిపారు. ఆరుగురు వరకు చిన్న గాయాలతో సురక్షితంగానే ఉన్నారని వివరించారు. అక్కడ ఉన్నటువంటి సబ్ కలెక్టర్‌తో పాటు యంత్రాంగం.. అప్రమత్తమై వెంటనే సహాయక చర్యలు చేపడుతున్నామని పేర్కొన్నారు. ఈ ప్రమాదానికి కారణమైన బస్సు చిత్తూరుకు చెందిన ఏవీఎం ట్రాన్స్‌పోర్టుకి చెందినదిగా తెలుస్తోంది. బస్సు ఓనర్ ఏకే రామ్మూర్తి మురుకంబట్టు ప్రాంతానికి చెందిన వాసి. టూర్ ఏజెంట్ వజ్రం అనే వ్యక్తి ద్వారా ఏడు రోజుల పాటు టూరుకు బస్సును బుక్ చేసకున్నారు. ఈనెల ఆరోతేదీన చిత్తూరు నుంచి ఈ బస్సు బయలుదేరింది.

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE Jai Bheem

## హనుమకొండ జిల్లాలో రెండో విడత పంచాయతీ ఎన్నికల ఏర్పాట్లు పూర్తి

**ఐదు మండలాల్లో డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ సెంటర్లు సిద్ధం**



**హన్మకొండ, 12 డిసెంబర్ 2025 (జై భీమ్ న్యూస్)**

హనుమకొండ జిల్లాలో ఈ నెల 14వ తేదీన జరగనున్న రెండో విడత గ్రామపంచాయతీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని పోలింగ్ సిబ్బందికి పోలింగ్ సామగ్రి పంపిణీ కోసం ఐదు మండలాల్లో డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ సెంటర్లు శుక్రవారం ఏర్పాటు చేసినట్లు అధికారులు తెలిపారు. జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ స్నేహ శబరీష్ ఆదేశాల మేరకు ధర్మసాగర్, హసన్‌పర్తి, ఐనవోలు, వేలేరు, పరకాల మండలాల్లో ఎంపీడీవోలు మరియు సంబంధిత శాఖల అధికారులు సమగ్ర ఏర్పాట్లను పూర్తిచేశారు. ధర్మసాగర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో, హసన్‌పర్తి, ఐనవోలు మండలాల్లో జిల్లా పరిషత్ హై స్కూల్‌లలో, అలాగే వేలేరు, పరకాల మండల కేంద్రాలలోని ఎంపీడీఓ కార్యాలయాల్లో డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ సెంటర్లు ఏర్పాటు చేశారు. పోలింగ్ సిబ్బందికి సౌకర్యవంతమైన వాతావరణం కల్పించేందుకు టెంట్లు, కౌంటర్లు, ఫర్నిచర్, తాగునీరు, భోజన వసతి వంటి అవసరమైన అన్ని ఏర్పాట్లను సంబంధిత మండలాల ఎంపీడీవోలు సిద్ధం చేశారు. శనివారం ఉదయం నుండి డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల్లో పోలింగ్ సామగ్రిని సిబ్బందికి అందజేసి, గ్రామపంచాయతీల వారీగా ఉన్న పోలింగ్ కేంద్రాలకు తరలించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు అధికారులు వెల్లడించారు. రెండో విడత గ్రామపంచాయతీ ఎన్నికలు ప్రశాంతంగా, సజావుగా జరగేందుకు అన్ని రకాల ఏర్పాట్లు సిద్ధంగా ఉన్నాయని ఎన్నికల శాఖ అధికారులు పేర్కొన్నారు.

## కాకతీయ విశ్వవిద్యాలయంలో డిసెంబర్ 15 నుంచి ముఖ గుర్తింపు హాజరు విధానం అమలు


**హన్మకొండ, డిసెంబర్ 12 (జై భీమ్ న్యూస్)**

కాకతీయ విశ్వవిద్యాలయం పరిపాలనలో సాంకేతికతను మరింత బలోపేతం చేస్తూ, ఉద్యోగుల హాజరు ప్రక్రియలో పారదర్శకత, ఖచ్చితత్వాన్ని పెంపొందించేందుకు విశ్వవిద్యాలయం కీలక నిర్ణయం తీసుకుంది. రాబోయే డిసెంబర్ 15వ తేదీ సోమవారం నుంచి పరిపాలన భవనంలో 'ముఖ గుర్తింపు హాజరు వ్యవస్థ' (ఫేస్ రికగ్నిషన్ అటెండన్స్ సిస్టమ్)ను అధికారికంగా అమల్లోకి తీసుకురానున్నట్లు రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నూతన హాజరు విధానాన్ని వైస్ ఛాన్సలర్ ఆచార్య కే. ప్రతాప్ రెడ్డి సమక్షంలో ప్రారంభించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఉద్యోగుల హాజరులో మానవ తప్పిదాలను తగ్గించడం, హాజరు రికార్డులను శాస్త్రీయంగా భద్రపరచడం, పరిపాలన కార్యకలాపాలను వేగవంతం చేయడం ఈ వ్యవస్థ ప్రధాన లక్ష్యాలుగా తెలిపారు. మొదటి దశగా విశ్వవిద్యాలయంలోని పలు కీలక విభాగాల్లో ఈ విధానాన్ని అమలు చేస్తున్నట్లు రిజిస్ట్రార్ వెల్లడించారు. ఇందులో కాంపస్ కాలేజీ, దూర విద్యా కేంద్రం, ఫార్మసీ కాలేజీ, ఇంజనీరింగ్ కాలేజీ (కో-ఎడ్యుకేషన్), పరీక్షల విభాగం, హాస్టల్ కార్యాలయాలు వంటి విభాగాలు ఉన్నాయి. ఈ శాఖలకు చెందిన అన్ని ఉద్యోగులు కొత్త వ్యవస్థను గమనించి, నిర్దేశిత విధానాలను పాటించాలని రిజిస్ట్రార్ సూచించారు. సాంకేతిక ఆధారిత హాజరు విధానాన్ని ప్రవేశపెట్టడం ద్వారా విశ్వవిద్యాలయం పరిపాలనా పనితీరు మరింత మెరుగుపడుతుందని, ఉద్యోగుల హాజరు సంబంధిత సమాచారాన్ని పారదర్శకంగా, సమయానుకూలంగా నమోదు చేయగలమనే నమ్మకాన్ని విశ్వవిద్యాలయం వ్యక్తం చేసింది.

## భద్రకాళి అమ్మవారిని దర్శించిన ప్రముఖులు

**వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, ఐఏఎస్ అధికారి ఫణింద్ర రెడ్డి**

**వరంగల్, డిసెంబర్ 12 (జై భీమ్ న్యూస్)**





వరంగల్ మహానగరంలోని భద్రకాళి అమ్మవారి ఆలయంలో శుక్రవారం రోజున భక్తుల రద్దీ నేపథ్యంలో ప్రముఖులు, ప్రజాప్రతినిధులు ప్రత్యేక దర్శనానికి హాజరై పూజలు నిర్వహించారు. వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి అమ్మవారిని దర్శించుకుని కుటుంబ సభ్యుల శ్రేయస్సు, ప్రజల శాంతి సమృద్ధులు కోరుకున్నారు. ఆలయ పురోహితులు ఎమ్మెల్యేకు ఆశీర్వచనాలు అందించి తీర్థప్రసాదం ఇచ్చారు. అదేవిధంగా భూపాలపల్లి జిల్లా ఎలక్షన్ అబ్జర్వర్, టీజీ ఎంఎస్ఐడిసి మేనేజింగ్ డైరెక్టర్ ఫణింద్ర రెడ్డి, ఐఏఎస్ కూడా ఆలయాన్ని సందర్శించి అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయ పరిసరాల్లో జరుగుతున్న ఏర్పాట్లు, భక్తుల రద్దీ నిర్వహణపై అధికారులు ఆలయ కమిటీతో కలిసి వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి, ఐఏఎస్ అధికారి ఫణింద్ర రెడ్డి, ఆలయ అభివృద్ధి, భక్తులకు మెరుగైన సౌకర్యాల కల్పనపై ధర్మకర్తలతో చర్చించారు. ఆలయ సేవా కార్యక్రమాలను మరింత బలోపేతం చేసేందుకు తమకు సాధ్యమైన మద్దతు అందిస్తామని వారు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు ఓరుగంటి పూర్ణచందర్, పాలడుగుల ఆంజనేయులు, ఆలయ సిబ్బంది, స్థానిక భక్తులు పాల్గొని ప్రముఖులకు స్వాగతం పలికారు.

# కాకతీయ విశ్వవిద్యాలయం డ్రగ్-రహిత క్యాంపస్‌గా మారాలి

**స్వర్ణోత్సవ సంవత్సరం విద్యార్థులకు వీసీ సందేశం**

**హన్మకొండ, 12 డిసెంబర్ 2025 (జై భీమ్ న్యూస్)**



కాకతీయ విశ్వవిద్యాలయం స్వర్ణోత్సవ సంవత్సరంలో విద్యార్థిగా ఉండడం ప్రతి ఒక్కరికీ గర్వకారణమని, అందరూ బాధ్యతాయుతంగా, లక్ష్యంతో విద్యాభ్యాసం సాగించాలని వీసీ ఆచార్య కే. ప్రతాప్ రెడ్డి పిలుపునిచ్చారు. విశ్వవిద్యాలయ కాంపస్ కాలేజీ ప్రిన్సిపాల్ ఆచార్య టి. మనోహర్ అధ్యక్షతన కే.యూ ఆడిటోరియంలో నిర్వహించిన మొదటి సంవత్సరం విద్యార్థుల ఇండక్షన్ ప్రోగ్రాంలో ప్రధాన అతిథిగా పాల్గొన్న ఆయన, విద్యార్థులు విశ్వవిద్యాలయంలో లభ్యమయ్యే వనరులను అత్యుత్తమంగా వినియోగించుకొని, తమ ప్రతిభను అభిలషణీయ స్థాయికి తీసుకువెళ్లాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాలకు చెందిన మొదటి తరం విద్యార్థుల్లో ఉన్న పట్టుదల, ఆసక్తి, కష్టపడి పని చేసే నైజం ఉన్నత లక్ష్యాలను చేరుకునేందుకు దోహదపడతుందని పేర్కొన్నారు. పీజీ విద్యార్థులు నాలెడ్జ్, అటిట్యూడ్, స్కిల్స్, లీడర్షిప్, వ్యక్తిత్వ వికాసం వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టి ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దుకోవాలని సూచించారు. కాకతీయ విశ్వవిద్యాలయాన్ని డ్రగ్%-%రహిత, ఆల్కహాల్%-%రహిత కాంపస్‌గా మార్చేందుకు విద్యార్థుల సహకారం అవసరమని, త్వరలోనే ముఖ గుర్తింపు హాజరు వ్యవస్థను ప్రవేశపెడుతున్నట్టు తెలిపారు. న్యాక్ ఎం గ్రేడ్ యూనివర్సిటీగా ఎదిగిన కేయూలో రుసా నిధులతో కే-హబ్బు అభివృద్ధి చేసి, స్టార్టప్‌లను ప్రోత్సహించే వాతావరణాన్ని సృష్టిస్తున్నట్టు వివరించారు. ఆంగ్లభాషా పట్ల పట్టు ఉపాధి అవకాశాలను పెంచుతుందని, అందుకు విద్యార్థులు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సూచించారు. కార్యక్రమంలో గౌరవ అతిథిగా పాల్గొన్న రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రం మాట్లాడుతూ, పేద, గ్రామీణ ప్రాంతాలకు చెందిన అనేక మంది విద్యార్థులను నాయకులుగా తీర్చిదిద్దిన సంస్థ కాకతీయ విశ్వవిద్యాలయం అని అన్నారు. ఆచార్య సురేష్‌లాల్ విశ్వవిద్యాలయంలోని విభాగాలు, పరిశోధనా సామర్థ్యాలు, మానవ వనరుల ప్రాముఖ్యతను వివరించారు. యూజీసీ సమన్వయ అధికారి ఆచార్య ఆర్. మల్లికార్జున రెడ్డి క్యాంపస్‌లో అభివృద్ధి చేసిన గ్రీన్ కవర్, చెక్‌డ్యామ్‌ల వల్ల నీటి లభ్యత పెరిగిన విషయాన్ని వివరించారు. ర్యాగింగ్‌పై విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని పోలీస్ అధికారులు స్పష్టంగా హెచ్చరించారు. అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ జితేందర్ రెడ్డి మాట్లాడుతూ ర్యాగింగ్‌కు పాల్పడితే డిబార్, ప్రవేశ రద్దు మాత్రమే కాదు, కఠిన చట్టపరమైన శిక్షలు తప్పవని తెలిపారు. విద్యార్థి జీవితమే దెబ్బతింటుందని పేర్కొన్నారు. నార్కోటిక్స్ విభాగం డిప్యూటీ కమిషనర్ పి. రమేష్ కుమార్ మాట్లాడుతూ సిగరెట్‌తో మొదలై గంజాయి, సింథటిక్ డ్రగ్స్, చివరకు ఇంజెక్షన్ల వరకు వ్యసనం పెరిగి యువజీవితాలను నాశనం చేస్తున్న సంఘటనలు పెరుగుతున్నాయని, విద్యార్థులు అలాంటి అలవాట్లకు దూరంగా ఉండాలని హెచ్చరించారు. మాదకద్రవ్యాలకు సంబంధించిన సమాచారం ఇవ్వదలచిన వారు 1908 నంబర్‌కు కాల్ చేయవచ్చని, వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు. సెక్సువల్ హరాస్‌మెంట్, విద్యార్థుల హక్కులపై లీగల్ అవేర్‌నెస్ సెషన్‌లో ప్రముఖ న్యాయవాది మాతంగి రమేష్ బాబు మాట్లాడుతూ ప్రతి కళాశాలలో ఇంటర్నల్ కంప్లైంట్ కమిటీ ఉండాలని, నోటి మాట గాని రాతపూర్వకంగా గాని అందిన ఫిర్యాదులను 90 రోజులలో పరిష్కరించడం తప్పనిసరని పేర్కొన్నారు. ఫిర్యాదు దారుల వివరాలు గోప్యంగా ఉంచాలని స్పష్టం చేశారు. స్టూడెంట్ అఫైర్స్ డీన్ ఆచార్య మామిడాల ఇస్తారి విద్యార్థులకు అందుబాటులో ఉన్న 17 సేవా సెల్‌ల వివరాలను తెలియజేశారు. వసతి గృహాల సంచాలకులు డాక్టర్ ఎల్. పి. రాజ్ కుమార్ హాస్టళ్లలో ధూమపానం, మద్యం, మాదకద్రవ్యాలు నిషేధమని హెచ్చరించగా, మహిళా వసతి గృహాల అదనపు సంచాలకులు డాక్టర్ ఎడ్ల సుజాత హాస్టళ్లలో వైఫై, ఆర్.ఓ ప్లాంట్, జిమ్ వంటి సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. సెంటర్ ఫర్ ఇంగ్లీష్ లాంగ్వేజ్ ట్రైనింగ్ సంచాలకులు డాక్టర్ ఆర్. మేఘనరావు ప్రతి మూడు నెలలకు ఒకసారి ఆరు వారాల ఆంగ్ల నైపుణ్య శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, కేవలం రూ.200తో నమోదు చేసుకోవచ్చని తెలిపారు. కేంద్ర గ్రంథాలయ ఇంచార్జ్ డాక్టర్ రాధిక రాణి 1.40 లక్షల పుస్తకాలు, ఆన్‌లైన్ జర్నల్స్, పోటీ పరీక్షల సెల్ ఉదయం 8 నుంచి రాత్రి 8 వరకు అందుబాటులో ఉంటాయని అన్నారు. కంప్యూటర్ సెంటర్ సంచాలకులు డాక్టర్ బి. రమ మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 7 గంటల వరకు కంప్యూటర్ సేవలు వినియోగించుకోవచ్చని తెలిపారు. స్పోర్ట్స్ బోర్డు కార్యదర్శి ఆచార్య వై. వెంకయ్య విద్యార్థులు క్రీడల్లో చురుకుగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ ఆచార్య ఈసం నారాయణ డిసెంబర్%-%జనవరిలో డిజాస్టర్ మేనేజ్‌మెంట్ శిక్షణా కార్యక్రమాలు నిర్వహించనున్నట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలో జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభమై, సహాయ రిజిస్ట్రార్ డాక్టర్ కోలా శంకర్ స్వాగతం పలికారు. వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కే. మమత వందనాలు సమర్పించారు. సభను అధ్యక్షించిన ఆచార్య టి. మనోహర్ మాట్లాడుతూ కే.యూ క్యాంపస్ లైఫ్‌ను ఎంజాయ్ చేయడం మాత్రమే కాక, లక్ష్యంతో ముందుకు సాగే దిశగా ప్రతి విద్యార్థి కృషి చేయాలని సూచిస్తూ కార్యక్రమాన్ని ముగించారు.

## వరంగల్‌లో అంతర్జాతీయ సార్వత్రిక ఆరోగ్య కవరేజ్ దినోత్సవం

**ఆరోగ్య వసతుల వినియోగంపై అవగాహన**

**వరంగల్, 12 డిసెంబర్ 2025(జై భీమ్ న్యూస్)**




"ప్రజలందరూ ఆరోగ్య సౌకర్యాలను వినియోగించుకుని ఆరోగ్యవంతులుగా ఎదగాలి" అని వరంగల్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సాంబశివరావు పిలుపునిచ్చారు. శుక్రవారం వరంగల్ పోచమ్మ మైదాన్‌లోని కెమిస్ట్ భవనంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో "అంతర్జాతీయ సార్వత్రిక ఆరోగ్య కవరేజ్ దినోత్సవం" సందర్భంగా ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వరంగల్ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ డిప్యూటీ లీగల్ ఎయిడ్ కౌన్సిల్ శ్రీనివాసరావు హాజరయ్యారు. జిల్లా డిఎంహెచ్ఓ డాక్టర్ సాంబశివరావు మాట్లాడుతూ, పట్టణాల నుండి ఆదివాసీ పల్లెల వరకు అన్ని ప్రాంతాల్లో ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని వైద్య సేవలను అందిస్తున్నామని తెలిపారు. ఆరోగ్యం ప్రతి ఒక్కరి హక్కు కాబట్టి అందరూ ప్రభుత్వ ఆరోగ్య సేవలను వినియోగించుకోవాలని సూచించారు. "ఆరోగ్యమే మహాభాగ్యం అని ప్రతి ఒక్కరూ గ్రహించాలి. న్యాయ సేవాధికార సంస్థ సహకారంతో ఆరోగ్య వసతులను మరింత బలోపేతం చేస్తాము" అన్నారు. ఎంజీఎం హాస్పిటల్ సూపరిండెండెంట్ డాక్టర్ హరిచంద్ర రెడ్డి మాట్లాడుతూ, అన్ని విభాగాల్లో నాణ్యమైన వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ప్రజలు ఈ సేవలను వినియోగిస్తూ సిబ్బందికి సహకరించాలని కోరారు. డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ కౌన్సిల్ శ్రీనివాసరావు మాట్లాడుతూ, ఆరోగ్య శాఖ సిబ్బంది ఇంటింటా తిరిగి మహిళలు, శిశువులు, వృద్ధుల ఆరోగ్య పరిస్థితులను పరిశీలిస్తూ అవసరమైన మందులు, సౌకర్యాలను అందించాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల నుండి పట్టణాల వరకు ప్రతి ఒక్కరికి సులభంగా వైద్య వసతులు అందేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఎక్స్ ఏజీ పి జెన్ను ఆనందకుమార్ మాట్లాడుతూ, వైద్య రంగంలో ఎవరికైనా సమస్యలు ఉన్నా జిల్లా లీగల్ సర్వీస్ అథారిటీకి చేరవేయాలని, సమస్య పరిష్కారానికి పూర్తి సహకారం అందిస్తామని పేర్కొన్నారు. సీనియర్ సిటిజన్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు మల్లారెడ్డి మాట్లాడుతూ, ఎంజీఎం హాస్పిటల్‌లో వృద్ధులకు సంబంధించిన వైద్య సేవలను మరింత మెరుగుపర్చాలని కోరారు. వృద్ధుల కోసం ప్రత్యేక ఓపి లైన్, జెరియాట్రిక్ వార్డు ఏర్పాటు చేయాలని, అలాగే కేఎంసీ సూపర్ స్పెషాలిటీ వద్ద వృద్ధుల కోసం ప్రత్యేక రిజిస్ట్రేషన్ మరియు ప్రత్యేక లైన్ ఏర్పాటు చేయాలని సూచించారు. వృద్ధుల కోసం ప్రత్యేక ఆరోగ్య శిబిరాలు నిర్వహించి వయోపరిమితి ఆధారంగా వచ్చే వ్యాధుల నివారణకై ప్రత్యేక ఇంజెక్షన్లు అందించాలని కోరారు. స్థానిక కార్పొరేటర్ బసవరాజు కుమారస్వామి మాట్లాడుతూ, ప్రజల సౌకర్యార్థం ఆరోగ్య శాఖ తరచుగా హెల్త్ క్యాంపులు నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట ఏరియా హాస్పిటల్ డిసిహెచ్ఎస్ డాక్టర్ రామ్మూర్తి, ఎంజీఎం%-%సీకేఎం ఆర్ఎంఓలు, ప్రోగ్రాం అధికారులు, వైద్యాధికారులు, డిప్యూటీ డెమో, వైద్య ఆరోగ్య సిబ్బంది, వృద్ధులు, ప్రజలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ వైద్య సేవలు వినియోగిస్తే వైద్య ఖర్చులు తగ్గుతాయి

**న్యాయవాది ఎం. కవిత**

**హన్మకొండ, 12 డిసెంబర్ 2025 (జై భీమ్ న్యూస్)**





హనుమకొండ జిల్లా న్యాయ సేవా సంస్థ డిప్యూటీ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ న్యాయవాది ఎం. కవిత మాట్లాడుతూ, ప్రభుత్వ వైద్య సేవలను ప్రజలు సక్రమంగా వినియోగించుకుంటే వైద్య ఖర్చులను గణనీయంగా తగ్గించుకోవచ్చని పేర్కొన్నారు. యూనివర్సల్ హెల్త్ కవరేజ్ డే సందర్భంగా లష్కర్ సింగారం పట్టణ ఆరోగ్య కేంద్రంలో జిల్లా న్యాయ సేవా సంస్థ, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ సంయుక్త ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో స్థానిక వైద్యాధికారి డాక్టర్ హైదర్ అధ్యక్షత వహించారు. న్యాయవాది కవిత మాట్లాడుతూ, జిల్లా న్యాయ సేవా సంస్థ గౌరవ చైర్మన్ ఆదేశాల మేరకు జాతీయ, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న వివిధ ఆరోగ్య కార్యక్రమాల గురించి ప్రజలకు అవగాహన కల్పించేందుకు పారా లీగల్ వాలంటీర్లు, వైద్య సిబ్బంది కలిసి పని చేస్తున్నారని తెలిపారు. ఉచిత వైద్య పరీక్షలు, డయాగ్నొస్టిక్స్, మందులు, కుటుంబ సంక్షేమ సేవలు, ఆరోగ్య సలహాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఒత్తిడి నియంత్రణ, సరైన ఆహారపు అలవాట్లతో జీవనశైలి వ్యాధులను తగ్గించుకోవచ్చని చెప్పారు. ఈ సందర్భంగా వైద్యాధికారి డాక్టర్ హైదర్, జిల్లా మాస్ మీడియా అధికారి వేముల అశోక్ రెడ్డి 33 జాతీయ ఆరోగ్య కార్యక్రమాలు, ఆయుష్మాన్ భారత్, ఎన్.సి.డి, టీబీ ముక్త్ భారత్ అభియన్, ఆరోగ్యశ్రీ వంటి పథకాల ప్రయోజనాలను ప్రజలకు వివరించారు. అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ కౌన్సిల్ కె. రవి లీగల్ సర్వీసెస్ అథారిటీ అందిస్తున్న ఉచిత న్యాయ సేవల గురించి తెలియజేస్తూ, క్షేత్రస్థాయిలో వైద్య సిబ్బంది అందిస్తున్న సేవలను ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్లు ఈ. బాబు, మరియా థామస్, హెల్త్ అసిస్టెంట్ శ్రీనివాస్, ఎఈ, ఎన్ఎంలు, ఆశా వర్కర్లు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# 'డబ్బులు కాదు.. దీవెనలే ముఖ్యం'

**కాగజ్‌నగర్ ట్రాన్స్‌జెండర్ల మానవతా సందేశం**

**కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా, 12 డిసెంబర్ 2025(జై భీమ్ న్యూస్)**

కాగజ్‌నగర్‌లోని ట్రాన్స్‌జెండర్ కమ్యూనిటీ ఇప్పుడు తమ అపూర్వమైన మంచితనంతో ప్రజల్లో విశేషమైన ప్రశంసలు అందుకుంటోంది. శుభకార్యాలకు వెళ్లితే డబ్బులు డిమాండ్ చేస్తారన్న అపోహలు అనేక ప్రాంతాల్లో ఉన్నప్పటికీ, కాగజ్‌నగర్ ట్రాన్స్‌జెండర్లు మాత్రం 'మా దీవెనలే చాలు డబ్బులు తీసుకోం' అనే వినయపూర్వక సందేశంతో సమాజంలో ఒక మంచి మార్పు తీసుకువస్తున్నారు. వివాహాలు, నామకరణాలు, పుట్టినరోజులు, గృహప్రవేశాలు వంటి ఏ సందర్భానికైనా సంతోషం పంచుకోవడమే తమ ఉద్దేశమని వారు చెబుతారు. డబ్బు తమకెప్పుడూ లక్ష్యం కాదని, ప్రేమగా ఎవరు ఇస్తే మాత్రమే 'ఇది ప్రేమ గుర్తు' అని భావించి స్వీకరిస్తారు. వారి ఈ నిజాయితీ, మృదుస్వభావం కుటుంబాలను ఎంతో ఆకట్టుకుంటోంది. సమాజంలో ఇంకా అపోహలు, వివక్షలు పెరుగుతున్న ఈ కాలంలో తమ ప్రవర్తనే ఒక సందేశమని భావించిన వీరు, 'గౌరవం ముఖ్యం డబ్బు కాదు' అనే భావంతో జీవిస్తున్నారు. చాలా మంది తమను సరిగా అర్థం చేసుకోలేదన్న బాధ ఉన్నప్పటికీ, ద్వేషానికి ప్రేమతోనే స్పందించాలనే ఔదార్యం వీరిది. ఎవరికీ భారం కాకూడదన్న ఆలోచనతో స్వయంగా కష్టపడి జీవనోపాధి సంపాదిస్తూ, మనుషుల మధ్య గోడలు కట్టేపద్ధతిని దూరం చేయాలని ప్రయత్నిస్తున్నారు. వారి మంచితనం ఎంత గొప్పదైనా, జీవితంలో ఎదుర్కొనే సవాళ్లు మాత్రం చిన్నవి కావు. ఉపాధి అవకాశాలు, ఉద్యోగాల్లో రిజర్వేషన్లు, స్వయం ఉపాధి పథకాలు, సామాజిక రక్షణ వంటి అంశాల్లో ప్రభుత్వం ఇంకా ముందుకు రావాలని స్థానికులు భావిస్తున్నారు. సమాజం కూడా 'వారి వాళ్లు – మన వాళ్లు' అనే పాత భావనను విడిచి, వారిని మనవాళ్లుగా అంగీకరించే మార్గంలో కొనసాగితేనే నిజమైన మార్పు సాధ్యమవుతుంది. డబ్బులు డిమాండ్ చేస్తారన్న అపోహలకు చెక్ పెడుతూ, ప్రేమతో, మానవతతో శుభకార్యాలకు దీవెనలు అందిస్తున్న కాగజ్‌నగర్ ట్రాన్స్‌జెండర్లు సమాజానికి ఒక వెలుగురేఖగా నిలుస్తున్నారు. వారి హృదయాల్లోని మనసు, ప్రవర్తనలోని వినయం కాగజ్‌నగర్‌కు గర్వకారణంగా మారింది. స్థానిక ప్రజలు వారిని ప్రేమగా అంగీకరిస్తూ, మరింత ఆదరణ అందిస్తున్నారు. మనసు మంచిగా ఉన్నవారే నిజమైన మనుషులు అని తమ ప్రవర్తనతో నిరూపిస్తూ కాగజ్‌నగర్ ట్రాన్స్‌జెండర్లు సమాజానికి మార్గదర్శకులుగా నిలుస్తున్నారు.




# దేశంలో రెండుదశల్లో జన కుల గణన

**రూ.11,718 కోట్లను కేటాయించిన కేంద్రం**
**డిజిటల్ జనగణను చేపట్టాలని నిర్ణయం**
**పూజ్య బాపు గ్రామీణ్ రోజ్‌గార్ యోజనగా ఉపాధిహామీ పేరు**
**బీమారంగంలో వందశాతం విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు**
**పీఎం కిసాన్ సమ్మాన్ యోజన..రూ.6,వేల నుంచి రూ.10వేలకు పెంపు**
**పిఎం ఆవాస్ యోజన కింద అదనంగా 1.5 కోట్ల గృహాల నిర్మాణం**
**నీటిపారుదల ప్రాజెక్టుల పూర్తికి రూ.35,000 కోట్లతో జాతీయ మిషన్**
**ఉభయ తెలుగు రాష్ట్రాలకు నాలుగేసి కేంద్రీయ విద్యాలయాలు**
**రాష్ట్రాల మూలధనం పెంపునకు రూ.1.3లక్షల కోట్ల ప్రత్యేక ఆర్థిక ప్యాకేజీక**
**కేంద్ర కేబినేట్ కీలక నిర్ణయాలు..వెల్లడించిన కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్**

**న్యూఢిల్లీ,డిసెంబర్12(జై భీమ్ న్యూస్):**

చారిత్రాత్మక జనగణన నిర్వహణ కోసం కేంద్ర మంత్రివర్గం ఏకంగా రూ.11,718 కోట్లకు సంబంధించిన బ్జడెట్‌ను ఆమోదించింది. అలాగే మహాత్మగాంధీ ఉపాధి హామీ పథకం పేరును కూడా మార్చింది. పూజ్య బాపు గ్రామీణ్ రోజ్‌గార్ యోజనగా పేరు మారుస్తూ శుక్రవారం కేంద్రం నిర్ణయం తీసుకుంది. అలాగే పనిదినాల సంఖ్యను 100 నుంచి 125కి పెంచింది. ఒక రోజుకు ఇచ్చే కనీస వేతనాన్ని రూ.240కి సవరించింది. ప్రధాని మోడీ అధ్యక్షతన జరిగిన కేబినేట్‌లో పలు నిర్ణయాలు తీసుకున్నారు. జనగణలో కులగణను చేర్చడంతో పాటు రెండు దశల్లో నిర్వహించాలని నిర్ణయించారు. కేంద్ర కేబినెట్ పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. వివరాలను కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్ వెల్లడించారు. 2027లో నిర్వహించనున్న జనాభా లెక్కల్ని రెండు దశల్లో నిర్వహిస్తామని కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్ వెల్లడించారు. 2026 ఏప్రిల్ నుంచి సెప్టెంబర్ వరకు గృహాలను జాబితా చేసి, లెక్కిస్తామని చెప్పారు. 2027 ఫిబ్రవరి నుంచి జనాభా లెక్కల సేకరణపై దృష్టిపెడతామని చెప్పారు. ఇదే తొలి డిజిటల్ జనగణన అవుతుందని మంత్రి పేర్కొన్నారు. ఈ జనాభా లెక్కల్లోనే కులగణన చేస్తామని చెప్పారు. ఈ ప్రక్రియ కోసం రూ.11,718 కోట్లు కేటాయించనున్నట్లు తెలిపారు. రాబోయే జనగణన దేశ చరిత్రలోనే మొట్టమొదటి డిజిటల్ జనగణన కానుంది. ఈ జనగణన ప్రక్రియకు సంబంధించి మార్చి 1, 2027ను రిఫరెన్స్ తేదీగా నిర్ణయించడం జరిగింది. ఈ భారీ ప్రక్రియను రెండు దశల్లో నిర్వహించడానికి కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. జనగణన మొదటి దశ ఏప్రిల్ 2026 నుండి సెప్టెంబర్ 2026 వరకు కొనసాగుతుంది, రెండవ దశ ఫిబ్రవరి 2027లో పూర్తవుతుంది. ఇకపోతే పల్లెప్రాంత నిరుపేదలకు ఏడాదిలో వంద రోజులు ఉపాధి కల్పించడం ద్వారా వారి జీవన ప్రమాణాలను మెరుగు పరచడం, గ్రామీణ ప్రాంతాల్లో సుస్థిర ఆస్తుల కల్పన, వనరుల ఉత్పాదకత, అభివృద్ధి లక్ష్యాలుగా కేంద్ర ప్రభుత్వం 'ఎన్ఆర్ఈజీఏ' పథకాన్ని 2006లో ప్రారంభించింది. తర్వాత దానిని మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంగా పేరు మార్చారు. ఇప్పుడు మరోసారి ఆ పేరు మార్పునకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. బీమారంగంలో వందశాతం విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల బిల్లుకు కూడా కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. ప్రస్తుతం సాధారణ, జీవిత, ఆరోగ్య బీమాలో 74శాతం వరకు ఎఫ్‌డీఐకి అనుమతి ఉంది. ఈ రంగంలోకి ఎఫ్‌డీఐలకు పూర్తిగా అనుమతి నిస్తే, దేశీయ పెట్టుబడులూ పెరిగే అవకాశం ఉందని కేంద్రం అంచనావేస్తోంది. 100 శాతం ఎఫ్‌డీఐకి అనుమతిస్తే, విదేశీ సంస్థలు భారతీయ కంపెనీలపై ఆధారపడకుండా సొంతంగా పనిచేయడానికి ఆస్కారం ఏర్పడుతుందని, దీనివల్ల ఈ రంగానికి మేలు జరిగే అవకాశాలున్నాయని అభిప్రాయపడుతోంది. ఈ నేపథ్యంలోనే మంత్రివర్గ ఆమోదం లభించింది.కేబినెట్ తీసుకున్న ఆర్థికపరమైన నిర్ణయాల గురించి మంత్రి వైష్ణవ్ మాట్లాడుతూ.. దేశీయ ఉత్పత్తి సామర్థ్యం పెరుగుదలను కూడా ప్రస్తావించారు. దేశంలో దేశీయంగా ఉత్పత్తి పెరగడం వలన, ఆర్థికపరమైన నిర్ణయాల సానుకూల ఫలితంగా దేశానికి సుమారు రూ.60,000 కోట్ల విదేశీ కరెన్సీ ఆదా అవుతోందని మంత్రి అశ్విని వైష్ణవ్ పేర్కొన్నారు. బొగ్గు గనుల్లో పలు సంస్కరణలు తీసుకురావడానికి కేబినెట్ ఆమోదం తెలిపింది. పీఎం కిసాన్ సమ్మాన్ యోజన.. ఈ పథకం కింద అందించే మొత్తాన్ని రూ.6,000 నుంచి రూ.10,000 వరకు పెంచాలని నిర్ణయం తీసుకుంది. దేశవ్యాప్తంగా 57 కొత్త కేంద్రీయ విద్యాలయాల ఏర్పాటుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. ఇందులో తెలంగాణకు 4, ఆంధ్రప్రదేశ్ కి 4 మంజూరు చేసింది. నాలుగు కీలకమైన రైల్వే ప్రాజెక్టులకు ఆమోదం తెలిపింది. సహకార రంగాన్ని మరింత బలోపేతం చేయడానికి రూ.2,000 కోట్ల ఆర్థిక సహాయం అందించనున్నారు. పీఎం కిసాన్ సంపద యోజన.. ఈ పథకానికి రూ.6,520 కోట్లు కేటాయింపు ఇవ్వనున్నారు. క్వాంటం టెక్నాలజీ పరిశోధన,అభివృద్ధిని ప్రోత్సహించడానికి అదనంగా రూ.4,000 కోట్ల నిధులు కేటాయించనున్నారు. మైక్రో, స్మాల్ అండ్ మీడియం ఎంటర్‌ప్రైజెస్ లకు బ్యాంకుల నుంచి సులభంగా రుణాలు లభించేందుకు వీలుగా రూ.15,000 కోట్లతో కొత్త క్రెడిట్ గ్యారెంటీ పథకానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. దేశంలోని డిజిటల్ మౌలిక సదుపాయాలను రక్షించడనాకి సైబర్ దాడులను నిరోధించడానికి సైబర్ సెక్యూరిటీ పాలసీకి ఆమోదం తెలిపింది. సెమీకండక్టర్ తయారీని ప్రోత్సహించేందుకు రూ.12,000 కోట్లు కేటాయింపు. కొత్త సెమీకండక్టర్ తయారీ కర్మాగారాలను నెలకొల్పే సంస్థలకు ఆర్థిక సహాయం పెంపు. ప్రధాన మంత్రి ఆవాస్ యోజన కింద అదనంగా 1.5 కోట్ల గృహాలను నిర్మించడానికి ఆమోదం ఇచ్చింది. . చిన్న ఉపగ్రహాలను ప్రయోగించడానికి వీలుగా తమిళనాడులోని కులశేఖరపట్నం వద్ద కొత్త ప్రయోగ వేదిక నిర్మాణానికి గ్రీన్ సిగ్నల్ తెలిపింది. 'మేక్ ఇన్ ఇండియా' కార్యక్రమాన్ని రక్షణ రంగంలో బలోపేతం చేయడానికి, రక్షణ రంగంలో విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల పరిమితి పెంపునకు ఆమోదం అలభించింది. దేశంలోని మారుమూల ప్రాంతాలకు సైతం వైద్య సేవలను అందించడానికి నేషనల్ టెలి-మెడిసిన్ నెట్‌వర్క్ ఏర్పాటుకు ఆమోదం ఇచ్చింది. నీటిపారుదల పథకాలకు జాతీయ మిషన్ ఏర్పాటు చేసేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. 50 ప్రధాన, మధ్యస్థ నీటిపారుదల ప్రాజెక్టులను త్వరితగతిన పూర్తి చేయడానికి రూ.35,000 కోట్లతో ఒక కొత్త జాతీయ మిషన్‌ను ప్రారంభించేందుకు కేబినెట్ లైన్ క్లియర్ చేసింది. భారత్ నెట్ ప్రాజెక్ట్ కింద ఇంటర్నెట్ సేవలు. ఇందుకోసం అదనంగా రూ.8,000 కోట్ల నిధులు కేటాయింపు ఇవ్వనున్నారు. రాష్ట్రాల ఆర్థిక బలోపేతం కోసం ప్రత్యేక ప్యాకేజీ. ఇందులో భాగంగా రాష్ట్రాలు తమ మూలధనం పెంచుకోవడానికి.. వడ్డీ లేని రుణాల రూపంలో రూ.1.3లక్షల కోట్ల ప్రత్యేక ఆర్థిక ప్యాకేజీకి గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.

# సిట్ ముందు లొంగిపోయిన ప్రభాకర్ రావు

**ఫోన్ ట్యాపింగ్, హార్డ్ డిస్క్‌ల ధ్వంసంపై విచారణ**

**హైదరాబాద్,డిసెంబర్12(జై భీమ్ న్యూస్):**

ఫోన్ ట్యాపింగ్ కేసులోఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్ రావు సిట్ ముందు లొంగిపోయారు. సుప్రీంకోర్టు ఆదేశాలతో శుక్రవారం జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్‌లో దర్యాప్తు అధికారి ఏసీపీ వెంకటగిరి ముందు ప్రభాకర్‌రావు సరెండర్ అయ్యారు. ఈ కేసుకు సంబంధించి ఇప్పటికే ప్రభాకర్ రావును సిట్ అధికారులు ఆరు సార్లు విచారణ జరిపిన విషయం తెలిసిందే. అయితే సిట్ విచారణకు ప్రభాకర్ సహకరించకపోవడంతో కస్టోడియల్ విచారణకు ఇవ్వాలని సుప్రీంకోర్టును ప్రభుత్వం ఆశ్రయించింది. దీంతో ప్రభాకర్ రావు కస్టోడియల్ విచారణకు సుప్రీం ధర్మాసనం అనుమతి ఇచ్చింది. ఉన్నత న్యాయస్థానం ఆదేశాల మేరకు ఎస్ఐబీ మాజీ చీఫ్ సిట్ ముందు సరెండర్ అయ్యారు. ప్రస్తుతం జూబ్లీహిల్స్ పోలీస్‌స్టేషన్‌లో ప్రభాకర్ రావు విచారణ కొనసాగుతోంది. ఏడాది మే 29 నుంచి ఇప్పటి వరకు సుప్రీం కోర్టు కల్పించిన మధ్యంతర రక్షణలోనే ప్రభాకర్ రావు ఉన్నారు. మధ్యంతర రక్షణలోనే అరెస్ట్ కాకుండా ఆరు సార్లు విచారణకు వచ్చారు ప్రభాకర్. అయితే ఈ కేసుకు సంబంధించి సుప్రీం కోర్టులో తెలంగాణ ప్రభుత్వం కీలక అఫిడవిట్‌ను దాఖలు చేసింది. మధ్యంతర రక్షణ కల్పించడంతో కేసు విచారణకు ప్రభాకర్ రావు సహకరించడం లేదని కస్టోడియల్ విచారణకు అనుమతి ఇవ్వాలని, ఈ విచారణ జరిగితే తప్ప ప్రభాకర్ నుంచి ఆధారాలు రాబట్టలేమని సుప్రీం కోర్టులో ప్రభుత్వం వాదనలు వినిపించింది. రాష్ట్ర ప్రభుత్వ వాదనలు విన్న ఉన్నతన్యాయస్థానం.. ప్రభాకర్ రావు కస్టోడియల్ విచారణకు అనుమతి ఇవ్వడంతో ఆయన లొంగిపోయారు. ఈరోజు ప్రభాకర్ రావు అరెస్ట్ చూపిన తర్వాత ఏడు రోజుల కస్టోడియల్ విచారణ కొనసాగనుంది. కస్టోడియల్ విచారణ రిపోర్టును సుప్రీం కోర్టుకు సిట్ సమర్పించ నుంది.

# కేశవరావు, పోచారం తదితర 9మందికి కేబినేట్ హోదా

**ఎర్రోళ్ల శ్రీనివాస్ కేసుపై హైకోర్టులో విచారణ**

**హైదరాబాద్,డిసెంబర్12(జై భీమ్ న్యూస్):**

కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు ఎమ్మెల్యేలతో సహా కొందరికీ కేబినెట్ హోదా కల్పిస్తూ తెలంగాణ ప్రభుత్వం ఇచ్చిన జీవో పై హైకోర్టులో బిఆర్‌ఎస్ నేత సవాల్ చేశారు. ఈ జీవోను సవాల్ చేస్తూ బీఆర్ఎస్ నేత ఏరోళ్ల శ్రీనివాస్ తెలంగాణ హై కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిల్‌పై శుక్రవారం విచారణ జరిగింది. కాంగ్రెస్ నేతలు కేశవరావు , పోచారం శ్రీనివాసరెడ్డి , సుదర్శన్ రెడ్డి, ప్రేమ్‌సాగర్, చిన్నారెడ్డిలతోపాటు మరో తొమ్మిది మందికి కేబినెట్ హోదా చట్ట విరుద్ధమని పిటిషన్‌లో ప్రస్తావించారు. రిజిస్ట్రీ అభ్యంతరం చెప్పడంతో చీఫ్ జస్టిస్ బెంచ్ విచారణ చేపట్టింది. ఎమ్మెల్యేల సంఖ్యలో 15 శాతం మాత్రమే కేబినెట్ హోదా ఇవ్వాలని వాదనలు వినిపించారు. ముఖ్యమంత్రి, మంత్రులకు మాత్రమే కేబినెట్ హోదా ఉంటుందని ఏరోళ్ల శ్రీనివాస్ వివరించారు. రిజిస్ట్రీ అభ్యంతరాలను తోసిపుచ్చి ఓ నెంబర్ కేటాయించాలని న్యాయస్థానం ఆదేశాలు జారీ చేసింది. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో కేబినెట్ హోదా కల్పించడాన్ని సవాల్ చేస్తూ 2017లో ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పిల్ దాఖలు చేశారని గుర్తుచేశారు. సీఎం రేవంత్‌రెడ్డి వేసిన పిల్‌తో పాటు బీఆర్ఎస్ పిటిషన్లను కలిపి వచ్చే వారంలో విచారణకు తమ ముందు ఉంచాలని రిజిస్ట్రీక్రి ఆదేశాలు జారీ చేసింది తెలంగాణ హైకోర్టు.



# తప్పుడు ఆరోపణలు చేస్తే కాళ్లు విరగ్గొడుతా

**ఎప్పటికైనా నేనూ ముఖ్యమంత్రిని అవుతా**
**బిఆర్ఎస్ అక్రమాలపై విచారణ చేయిస్తా**
**పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో ఒక్క రూపాయి సంపాదించలేదు**
**పార్టీ నుంచి బయటకు పంపినా వారి కళ్లు చల్లారలేదా**
**తనపై తప్పడు ప్రచారం చేయిస్తున్న హరీష్ రావు**
**ఏలేటి మహేశ్వర్ రెడ్డి, మాధవరం కృష్ణారావులకు నోటీసులు**
**వారం రోజుల్లో క్షమాపణలు చెప్పాలని కవిత డిమాండ్**

**హైదరాబాద్,డిసెంబర్12(జై భీమ్ న్యూస్):**

తెలంగాణ రాష్ట్ర రాజకీయాల్లో మరో సంచలన పరిణామం చోటుచేసుకుంది. బీజేపీ ఎమ్మెల్యే మహేశ్వరరెడ్డి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, టీ న్యూస్‌లకు తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత శుక్రవారం లీగల్ నోటీసులు పంపించారు. ఈ నోటీసులో పలు అంశాలను ప్రస్తావించారు. తనపై, తన భర్త అనిల్‌పై ఆధారాలు లేని ఆరోపణలు చేశారంటూ నోటీసులో తెలిపారు. వారం రోజుల్లో తనకు బహిరంగ క్షమాపణ చెప్పాలని కవిత డిమాండ్ చేశారు. ఈ విషయం తెలంగాణ రాష్ట్ర రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది. మాజీ మంత్రి హరీష్ రావు, బీఆర్ఎస్ టార్గెట్‌గా జాగృతి అధ్యక్షురాలు కవిత మరోసారి కీలక వ్యాఖ్యలు చేశారు. హరీష్ రావు, కేటీఆర్, కేసీఆర్‌ను ఒక్క సహాయం కూడా అడగలేదని తెలిపారు. ఉద్యమంలో ఎవరు ఏమి చేశారనేది తాను ఎప్పుడూ చెప్పలేదన్నారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ.. ఏలేటి మహేశ్వర్ రెడ్డి, మాధవరం కృష్ణారావుతో హరీష్, బీఆర్ఎస్ తనపై తప్పుడు ప్రచారం చేయిస్తున్నారని ఆరోపించారు. బీఆర్ఎస్ నేతల అక్రమాలు తన దృష్టికి వస్తున్నాయని... అసలు కథ ముందుంది అంటూ కామెంట్స్ చేశారు. నేను మంచి దాన్ని కాదు. కాళ్ళ విరగొడతానంటూ హెచ్చరించారు. హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో కవిత మాట్లాడారు. అధికారంలో ఉన్న పదేళ్లలో తాను, తన భర్త ఒక్క పని అయినా అడిగామా అని ప్రశ్నించారు. తాను ఏ తప్పూ చేయలేదని.. బీఆర్ఎస్‌లో 10 ఏళ్లలో ఒక్క రూపాయి సంపాదించ లేదని స్పష్టం చేశారు. ఏలేటి మహేశ్వర్ రెడ్డి, మాధవరం కృష్ణారావు వారం రోజుల్లో క్షమాపణలు చెప్పాలని.. లేదంటే కోర్టుకి ఈడుస్తామని వార్నింగ్ ఇచ్చారు. తనను పార్టీ నుంచి పంపించారని.. అయినా వాళ్ల కళ్ళు చల్లబడలేదా అని వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్ కిటికీలు తెరిచిందని.. కాంగ్రెస్ డోర్స్ ఓపెన్ చేసిందన్నారు. తనపై ఎవ్వరు ఎలాంటి ఆరోపణలు చేసినా జవాబు చెబుతానన్నారు. బీఆర్ఎస్ హయాంలో చాలా తప్పిదాలు జరిగాయని... అవి తన దృష్టికి వస్తున్నాయని తెలిపారు. బీఆర్ఎస్ వాళ్ళు తప్పు చేశారనే.. రేవంత్ అధికారంలోకి వచ్చారని అన్నారు. బీఆర్ఎస్ హయాంలో జరిగిన లావాదేవీలకు, కాంగ్రెస్‌కు సంబంధం ఉందని ఆరోపించారు. 'నేను ఏదో ఒక రోజు ముఖ్యమంత్రి అవుతా. హరీష్ రావు.. విజ్ఞత అని తప్పించుకుంటున్నారు. లైన్‌లు నేను దాట లేదు. నేను ఇంకా ఊరుకోను ' అంటూ కవిత సంచలన కామెంట్స్ చేశారు. కాంగ్రెస్‌తో అంటకాగుతున్నట్లు తనపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని కవిత ఆగ్రహం వ్యక్తం చేశారు. వెకిలి చేష్టలు చేస్తున్న గుంట నక్కలూ.. జాగ్రత్త అని ఆమె హెచ్చరించారు. కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు చేసిన వ్యాఖ్యలపై ఆమె స్పందించారు. 'కేసీఆర్‌తో పాటు ఎవరినైనా ఒక్క పనైనా అడిగామా? దమ్ముంటే నా ఆరోపణలకు సమాధానం ఇవ్వండి. నాకు ఎవరితోనూ అవగాహన లేదు.. వ్యాపారాలు లేవు. మాధవరం కృష్ణారావుకు నోటీసులు పంపుతున్నా. వారంలో క్షమాపణ చెప్పకపోతే కోర్టుకు ఈడుస్తాను. ఏవీరెడ్డితో పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డికి భూలావాదేవీలు ఉన్నాయి. శ్రీనివాస్‌రెడ్డి నిరంతరం కేటీఆర్ వద్ద ఉంటారు. ఆయన ఎవరి బినామీనో చెప్పాలి. మాధవరం కృష్ణారావు చాలా చిన్న వ్యక్తి. ఓ గుంట నక్క ఆయన వెనక ఉండి ఆడిస్తోంది. కృష్ణారావు బాధితులు చాలామంది నాకు ఫోన్లు చేస్తున్నారు. ప్రణీత్, ప్రణవ్ కంపెనీల్లో కృష్ణారావు కుమారుడు డైరెక్టర్. ఆ కంపెనీల విల్లాలన్నీ కబ్జాల్లో కట్టినవే. వెంచర్ మధ్యలోని 10 ఎకరాల చెరువు 6 ఎకరాలకు ఎలా తగ్గింది అన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి, హైడ్రా ఆ చెరువు సంగతి చూడాలి. కేటీఆర్ మంత్రిగా ఉన్న సమయంలో అభివృద్ధి పేరిట చెరువునే మింగేశారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనతో నాకు సంబంధం లేదు. ఎంపీగా ఉన్నప్పుడు దిల్లీ, నిజామాబాద్‌కే పరిమితమయ్యా. పార్టీ నుంచి వెళ్లగొట్టారు కదా.. ఇంకా కళ్లు చల్లబడలేదా? హిల్ట్ పాలసీకి బీఆర్ఎస్ కిటికీలు తెరిస్తే.. కాంగ్రెస్ ద్వారాలు తెరుస్తోంది. నాతో పాటు నా భర్తపై బీఆర్ఎస్ విష ప్రచారం చేస్తోంది. గత ప్రభుత్వంలో చాలా తప్పిదాలు జరిగాయి. దేవుడి దయతో నేను ముఖ్యమంత్రి అవుతాను. 2014 నుంచి జరిగిన అన్ని అన్యాయాలను వెలికితీస్తాను అని కవిత వ్యాఖ్యానించారు. తెలంగాణ జాగృతి జనం బాట పేరిట కవిత విస్తృతంగా పర్యటిస్తున్న విషయం తెలిసిందే. ప్రజా సమస్యల పరిష్కరం కోసమే జనం బాట చేపట్టినట్లు కవిత ప్రకటించారు. మొదటగా ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో జనం బాట కార్యక్రమం చేపట్టిన కవిత ఇప్పుడు మేడ్చల్, హైదరాబాద్ జిల్లాలో పర్యటిస్తున్నారు. గురువారం నగరంలోని మలక్‌పేట, యాకుత్‌పురా, చాంద్రాయణగుట్ట నియోజకవర్గాల్లో పర్యటించారు కవిత. స్థానిక ప్రజలతో మాట్లాడి వారి సమస్యలను కవిత తెలుసుకుంటున్నారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్, బీజేపీ, కాంగ్రెస్ నేతలపై సంచలన వ్యాఖ్యలు చేస్తున్నారు. ఈ క్రమంలోనే బీఆర్ఎస్ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావుపై షాకింగ్ కామెంట్స్ చేశారు. ఆమె చేసిన వ్యాఖ్యలకు మాధవరం కృష్ణారావు కూడా కౌంటర్ ఇచ్చారు. ఈ నేపథ్యంలోనే ఆయనకు కవిత నోటీసులు పంపించినట్లు సమాచారం.






# రజనీకాంత్ 75వ బర్త్‌డే

సూపర్ స్టార్ రజనీకాంత్ ఈరోజు తన 75వ పుట్టినరోజు జరుపుకుంటున్నారు. ఈ ప్రత్యేక సందర్భంగా, ఆయన నటించిన బాలీవుడ్ మూవీ 'చాల్‌బాజ్' (1989) చిత్రానికి దర్శకత్వం వహించిన పంకజ్ పరాశర్ ఆనాటి మధుర జ్ఞాపకాలను పంచుకున్నారు. ఎన్డీటీవీకి ఇచ్చిన ఇంటర్వ్యూలో రజనీకాంత్ నటన, నిరాడంబరత, స్టార్‌డమ్ గురించి పలు ఆసక్తికర విషయాలను వెల్లడించారు. "రజనీకాంత్ చాలా తెలివైన వ్యక్తి. 'చాల్‌బాజ్' శ్రీదేవి సినిమా అని ఆయన వెంటనే గ్రహించారు. తాను ఎప్పటిలా సూపర్ హీరో తరహా పాత్ర చేస్తే అది పనిచేయదని భావించి, తన పాత్రను కామెడీగా మార్చుకున్నారు. భయపడే వ్యక్తిగా నటించడానికి ఒప్పుకున్నారు, ఇది చాలా మంది స్టార్ హీరోలు చేయరు. ఆయన ఇంప్రూవైజేషన్ అద్భుతం" అని పరాశర్ తెలిపారు. సెట్‌లో శ్రీదేవి రాగానే రజనీకాంత్ సరదాగా వంగి నమస్కరిస్తూ 'శ్రీదేవా' అని పిలిచేవారని గుర్తుచేసుకున్నారు. రజనీకాంత్ నిరాడంబరత తనను ఆశ్చర్యపరిచిందని పరాశర్ చెప్పారు. "ఆయనకు అసిస్టెంట్, మేనేజర్ ఎవరూ ఉండేవారు కాదు. తన పాత 1960ల నాటి ఫియట్ కారును స్వయంగా నడుపుకుంటూ వచ్చేవారు. ఒకరోజు నన్ను హోటల్‌లో డ్రాప్ చేస్తానని ఆఫర్ ఇచ్చారు. కారులో ఏసీ పనిచేయకపోవడంతో నేను కిటికీ అద్దం దించబోయాను. జనం చూస్తే గొడవ (గలాటా) అవుతుందని వద్దన్నారు. నేను నమ్మలేదు. ఒక సిగ్నల్ దగ్గర ఇద్దరు వ్యక్తులు 'తలైవా' అని అరవడంతో క్షణాల్లో జనం పోగైపోయి ట్రాఫిక్ జామ్ అయింది. పోలీసులు రావాల్సి వచ్చింది. అప్పుడే ఆయన స్టార్‌డమ్ ఏంటో నాకు తెలిసింది" అని వివరించారు. అంతటి స్టార్‌డమ్ ఉన్నప్పటికీ, గర్వం రాకుండా ఉండేందుకు రజనీకాంత్ తీసుకునే జాగ్రత్తల గురించి కూడా పరాశర్ మాట్లాడారు. "ప్రజలు నన్ను పూజిస్తారు, అది తలకెక్కే ప్రమాదం ఉంది. అందుకే నేను పర్వతాలకు వెళ్లి, ఒక గుడిలో 10-12 రోజులు ఉండి, నేల శుభ్రం చేసి, కిందనే పడుకుంటాను. ఇది నన్ను వినయంగా ఉంచుతుంది" అని రజనీకాంత్ తనతో చెప్పినట్లు పరాశర్ గుర్తుచేసుకున్నారు. తన 50 ఏళ్ల సినీ ప్రస్థానానికి గుర్తుగా ఇటీవలే రజనీకాంత్ గోవాలో జరిగిన అంతర్జాతీయ ఫిల్మ్ ఫెస్టివల్‌లో జీవిత సాఫల్య పురస్కారం అందుకున్న విషయం తెలిసిందే.




# కోర్టు ఉత్తర్వులు అంటే లెక్కలేదా?..

'అఖండ-2' సినిమా టికెట్ల ధరల వివాదంపై తెలంగాణ హైకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. కోర్టు ఉత్తర్వులను బేఖాతరు చేస్తూ పెంచిన ధరలకే టికెట్లు అమ్మడంపై చిత్ర నిర్మాతలు, ఆన్‌లైన్ టికెటింగ్ సంస్థ బుక్‌మైషోను తీవ్రంగా హెచ్చరించింది. "కోర్టు ఉత్తర్వులు అంటే మీకు లెక్క లేదా?" అని ఘాటుగా ప్రశ్నించింది. వివరాల్లోకి వెళితే.. 'అఖండ-2' సినిమా టికెట్ల ధరలను పెంచుకోవడానికి అనుమతిస్తూ రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన మెమోను తెలంగాణ హైకోర్టు సింగిల్ బెంచ్ నిన్న సస్పెండ్ చేసింది. అయినప్పటికీ, కోర్టు ఆదేశాలను ఉల్లంఘించి నిన్న రాత్రి ప్రీమియర్ షోలు నిర్వహించారని, అధిక ధరలకే టికెట్లు విక్రయించారని ఆరోపిస్తూ విజయ్ గోపాల్ అనే న్యాయవాది కోర్టు ధిక్కరణ పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై విచారణ చేపట్టిన ధర్మాసనం తీవ్రంగా స్పందించింది. తమకు కోర్టు ఉత్తర్వులు అందేలోపే ప్రేక్షకులు టికెట్లు కొనుగోలు చేశారని బుక్‌మైషో తరఫు న్యాయవాది వివరణ ఇచ్చారు. అయితే, ప్రస్తుతం కూడా పెంచిన ధరలకే టికెట్లు అమ్ముతున్నారా? లేదా? అని కోర్టు నిలదీసింది. మీపై కోర్టు ధిక్కరణ చర్యలు ఎందుకు తీసుకోకూడదో చెప్పాలని ఆదేశిస్తూ, తదుపరి విచారణను మధ్యాహ్నానికి వాయిదా వేసింది.



# నా వక్షోజాలు నిజమైనవే

ప్రముఖ హాలీవుడ్ నటి సిడ్నీ స్వీనీ తనపై చాలాకాలంగా వస్తున్న ఓ రూమర్‌కు లై డిటెక్టర్ టెస్ట్ ద్వారా ఫుల్ క్లారిటీ ఇచ్చారు. తన వక్షోజాలు నిజమైనవేనా అనే ప్రశ్నకు ఆమె సూటిగా, నిజాయతీగా సమాధానమిచ్చారు. 'వానిటీ ఫెయిర్' మ్యాగజైన్ కోసం నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఆమె తన సహనటి అమండా సైఫ్రీడ్‌తో కలిసి పాల్గొన్నారు. ఈ టెస్టులో భాగంగా అమండా... "చాలా మంది మనసులో ఒక ప్రశ్న ఉంది. నీ వక్షోజాలు నిజమైనవేనా?" అని సిడ్నీని అడిగారు. ఈ ప్రశ్నకు సిడ్నీ నవ్వుతూ "అవును" అని సమాధానమిచ్చారు. వాటికి ఎప్పుడైనా సర్జరీ చేయించుకున్నావా? అని అమండా అడగ్గా, "లేదు, నేను నా శరీరంలో ఏ భాగానికీ ఎప్పుడూ ఎలాంటి సర్జరీ చేయించుకోలేదు" అని 28 ఏళ్ల సిడ్నీ స్పష్టం చేశారు. ఆమె చెప్పింది నిజమేనని పాలిగ్రాఫ్ ఎగ్జామినర్ కూడా నిర్ధారించారు. సిడ్నీ తన బ్రెస్ట్ ఇంప్లాంటేషన్ రూమర్లను ఖండించడం ఇది మొదటిసారి కాదు. గతంలో 'అలూర్' మ్యాగజైన్‌తో మాట్లాడుతూ, తనకు సూదులంటే చాలా భయమని, అందుకే సర్జరీల జోలికి వెళ్లలేదని తెలిపారు. "12 ఏళ్ల వయసులో ఉన్న ఫొటోను, 26 ఏళ్ల వయసులో ప్రొఫెషనల్ మేకప్, లైటింగ్‌తో ఉన్న ఫొటోతో పోల్చలేరు కదా? సహజంగానే మార్పు కనిపిస్తుంది. సోషల్ మీడియాలో అందరూ పిచ్చిగా ప్రవర్తిస్తారు" అని ఆమె వ్యాఖ్యానించారు. మరో ఇంటర్వ్యూలో తాను సహజంగానే వృద్ధాప్యంలోకి అడుగుపెట్టాలనుకుంటున్నట్లు సిడ్నీ చెప్పారు. కాగా, సిడ్నీ స్వీనీ, అమండా సైఫ్రీడ్ కలిసి నటించిన 'ది హౌస్‌మెయిడ్' సినిమా డిసెంబర్ 19న విడుదల కానుంది.